Reg.No. H. 634 Andhra Janatha Hyderabad, 4 పేజీలు 7 నయాపైసలు

ఆరోగ్యమే మహాభాగ్యము

తాము ఇంత బలహీనతతో బాధపడ నేలా? సౌఖ్యముగా, ఆనందముగా, ఉత్సాహముగా, కాంతివంతముగా నుండి, ఆనందమయ జీవితమును పొంద దలచినచో, ఫల, పుష్ప రసములతోను, మూలికాసారములతోను తయారైన 'నెర్విటాల్' ఒక సీసాను వాడండి. సీసా ఒకటి రు 5-75 మాత్రమే. నూటికి నూరు పాళ్ళు గ్యారంటీ అని ప్రపంచ ఖ్యాతి నొంది వున్నది.

ఇండియన్ మెడిసిన్ హౌస్
ఫోన్: 818 విజయవాడ-2

ఆంధ్రజనత

సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం

ఆఖరు సారిగా గొప్పవేలం అమ్మకం

గోల్కొండలో, రాతిమేడ ... 991 నుంచి 196 వరకు నెంబర్లను గల ... చేయబడిన ... 17-5-59న ... గంటలకు, విలువ పరిమితం లేకుండా, అత్యధికపాటి వేలం ... ఇది అరుదుగా లభించే అవకాశం. ఇటువంటి స్థలంలో ఒక ... స్థలంకూడా దొరకదని గుర్తించుకోండి.

ఖమర్ బదర్సు
జనరల్ ఆక్షనర్స్ [రిజి: నెం: 231]
మాలకుంటారోడ్, హైదరాబాద్
(jamshecd)

సంపుటి 4 హైదరాబాద్, శనివారం, 16-5-1959 సంచిక 300

వారం రోజులలోగా ఒరిస్సాలో మిశ్రమ మంత్రివర్గం ఏర్పాటు

సన్నాహక చర్యగా కాంగ్రెస్ మంత్రులరాజీనామాలుసమర్పణ

రైతులకు ఎరువుల సరఫరా

మార్కెటింగ్ సహకార సంస్థల ఫెడరేషన్‌ద్వారా జరిగే ఏర్పాటు

(ఆంధ్రజనత ప్రత్యేక విలేఖరి)

హైదరాబాద్, మే 15

రాష్ట్రంలో ఈమధ్యదట మార్కెటింగ్ సహకారసంస్థల ఫెడరేషన్‌ద్వారా రసాయనిక ఎరువుల సరఫరా జరుగుతుంది.

ఇంతవరకు వ్యవసాయశాఖ రైతులకు ఎరువులను సప్లయిచేయటం జరుగుతుండేది.

గణతంత్ర పరిషత్ నాయకునితో నేడే డాక్టర్ మెహతాబ్ చర్చలు

భువనేశ్వర్, మే 15

కాంగ్రెస్ - గణతంత్ర పరిషత్ మంత్రి వర్గం ఏర్పాటుకు సన్నాహక చర్యగా ఒరిస్సా మంత్రి వర్గం రాజీనామా పత్రాలు నేటి రాత్రి ముఖ్య మంత్రి డాక్టర్ హరేకృష్ణ మెహతాబ్‌కు అందజేయబడినట్టు ఇక్కడ కాబినెట్ వర్గాల ద్వారా తెలియవచ్చినది.

మరో వారం రోజులలోగా మిశ్రమ మంత్రివర్గం ఏర్పడటం సంభవమని కూడా పై వర్గాలద్వారా తెలిసినది.

ఒరిస్సాలో ఇంతవరకు ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న గణతంత్ర పరిషత్ పార్టీ నాయకుడు శ్రీ సింగ్‌దేవ్‌తో రేపు డాక్టర్ మెహతాబ్ చర్చలు జరుపుతారు. మళ్ళీ వచ్చే ఆదివారం నాడు తోటి మంత్రులతో సమావేశమై డాక్టర్ మెహతాబ్ పరిస్థితిని చర్చిస్తారు.

మే నెలాఖరులోగా మిశ్రమ మంత్రి వర్గం ఏర్పడగలదని తానుశంకిస్తున్నట్టు మిత్రులతో డాక్టర్ మెహతాబ్ నేడు విలేఖరులతో తెలిపినట్టు తెలియవచ్చినది.

మే నెలాఖరులోగా మిశ్రమ మంత్రి వర్గం ఏర్పడటం సంభవమని కూడా పై వర్గాలద్వారా తెలిసినది.

ఒరిస్సాలో ఇంతవరకు ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న గణతంత్ర పరిషత్ పార్టీ నాయకుడు శ్రీ సింగ్‌దేవ్‌తో రేపు డాక్టర్ మెహతాబ్ చర్చలు జరుపుతారు. మళ్ళీ వచ్చే ఆదివారం నాడు తోటి మంత్రులతో సమావేశమై డాక్టర్ మెహతాబ్ పరిస్థితిని చర్చిస్తారు.

మే నెలాఖరులోగా మిశ్రమ మంత్రి వర్గం ఏర్పడగలదని తానుశంకిస్తున్నట్టు మిత్రులతో డాక్టర్ మెహతాబ్ నేడు విలేఖరులతో తెలిపినట్టు తెలియవచ్చినది.

శ్రీ శక్తి

వాషింగ్టన్, మే 13

[illegible] అమెరికా ప్రధానాధ్యక్షుడు ఐసెన్‌హోవర్ ఒక అమెరికన్ జాతీయ తన అభిప్రాయాన్ని వెల్లడి చేశాడు

పై అభిప్రాయం అర్థరహితమైనదని అమెరికా, రష్యాలు ఇరువురు పూర్వమే వెల్లడి చేసినాయి

డాక్టర్ జాన్‌పాల్ స్టేప్ పై విధంగా ఇభిప్రాయాన్ని ప్రకటించిన వెంటనే ప్రపదమంగా అతడిని తీవ్ర విమర్శలు చేసింది ఆయన భార్య. "ఎవరికి పెళ్ళిదలచు కుంటే చెయ్యకోలేమిటి?" అని ఆమె అతడిని విమర్శించి అడిగినదిట పుత్రులకు స్త్రీలు ఎదులో నూ తీసిపోరు అని ఆమె బల్లగుద్ది వాదించిందట.

—నా ఫెన్

నూనె సరఫరా కార్పొరేషన్ కేంద్ర మంత్రి శ్రీ మాలవీయ వివరణ

న్యూఢిల్లీ, మే 15

నూనె గనుల త్రవ్వకం, ఉత్పత్తి, సరఫరాలను నిర్వహించటానికి ప్రభుత్వరంగం పూనుకున్నదని, దాని కార్యకలాపాలు ప్రస్తుతంస్వల్పమైనవిగాకనిపించినా, అవి భవిష్యత్తులో విస్తరింపచేయబడతాయని కేంద్ర గనుల శాఖా మంత్రి శ్రీ కె. డి. మాలవీయా నేడు వెల్లడి చేశారు.

నేడిక్కడ జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ పెట్రోలియం పదార్థాలను మార్కెట్ చేయటానికి సరఫరా చేయటానికి ప్రభుత్వరంగంలో ఒక కార్పొరేషన్ త్వరలోనే నెలకొల్పబడనున్నట్టు కూడా శ్రీ మాలవీయ విలేఖరులకు తెలియపరిచారు.

త్వరలో నెలకొల్పబడనున్న నూనె సరఫరా కార్పొరేషన్‌ను గురించి శ్రీ మాలవీయ ఈ క్రింది వివరాలు వెల్లడి చేశారు

"1961, 62 సంవత్సరాలలో ప్రభుత్వ రంగంలో రెండు నూనె శుద్ధికర్మాగారాలు పని ప్రారంభించనున్నాయి. వాటి స్థాపనను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం మార్కెటింగ్, సరఫరా కార్పొరేషన్‌ను స్థాపించటానికి నిర్ణయించుకున్నది లేకపోతే అది చాలా చిన్న స్థాయిలో ప్రారంభం చేయబడుతుంది.

"పై కార్పొరేషన్‌కు ప్రైవేట్ రంగంలోని కంపెనీల సహాయం కూడా లభించగలదనే భావింపబడుతున్నది. ప్రభుత్వం వ్యాపార దృష్టితోనే పై ప్రయత్నం చేయటం జరుగుతున్నది.

ప్రభుత్వరంగంలో "పెట్రోలియం ప్రొడక్ట్సు" తయారు చేయబడుతున్నవి. కాబట్టి నూనెసరఫరా పనికూడా అది నిర్వహించటం దేశశ్రేయస్సుదృష్ట్యా అవసరమని భావింపబడినది. పై కార్పొరేషన్ స్థాపనవల్ల "పెట్రోలియం ప్రొడక్ట్సు" ధరలు తగ్గే అవకాశం కూడా ఉన్నది.

ప్రభుత్వరంగంపై కార్పొరేషన్ నెలకొల్పటంతో పై ప్రైవేట్ రంగం దెబ్బతింటుందనటానికి అవకాశం లేదు. ప్రభుత్వరంగంలో కార్పొరేషన్ ప్రస్తుతానికి మేరకే. అస్సాంలోని నూనెశుద్ధి కర్మాగారాల వస్తువులను నాణ్యతమేరకు సరఫరాచేయటం జరుగుతుంది."

ప్రభుత్వం నెలకొల్పనున్న కార్పొరేషన్ చవుకగా ఎక్కడ నూనె లభించినా దానిని కొని సరఫరా చేస్తుందని కూడా విలేఖరులకు తెలియపరిచారు.

సోవియట్ సహాయంతో మరొక నూనె శుద్ధి కర్మాగారం బీహార్‌లో నెలకొల్పబడనున్నట్టు కేంద్రమంత్రి మాలవీయ వెల్లడి

న్యూఢిల్లీ, మే 15

బీహార్‌లోని బరౌనీలో రెండవ నూనె శుద్ధి కర్మాగారాన్ని నెలకొల్పే విషయమై భారత ప్రభుత్వంతో ఒడంబడిక చేసుకొనటానికి గాను సోవియట్ నూనె ప్రతినిధివర్గం ఒకటి త్వరలోనే ఇక్కడకి రానున్నదని కేంద్ర గనుల శాఖామంత్రి శ్రీ మాలవీయా నేడు పత్రికా విలేఖరులకు తెలియపరిచారు

బరౌనీ నూనె శుద్ధి కర్మాగార స్థాపనకు సంబంధించిన ప్రతిపాదనలు పూర్తి అయినవి. ఒడంబడిక వివరాలను గురించి మాట్లాడటానికి సోవియట్ ప్రతినిధివర్గం ఒకటి త్వరలోనే ఇక్కడకు రానున్నదని, సోవియట్ నిపుణులు భారత ప్రభుత్వంతో ఒడంబడిక వివరాలను గురించి, నిర్ణయించేయవలసిన యంత్రాలను గురించి, ఇవ్వదలచిన రుణాన్ని గురించి చర్చించి, అంతిమ నిర్ణయాలు చేస్తారని కూడా శ్రీ మాలవీయా విలేఖరులకు తెలియపరిచారు.

స్థల నిర్ణయ విషయంపైన, నిర్మాణ విభాగాలపైన సోవియట్ నిపుణులు సంప్రదింపులు జరుపుతారని కూడా కేంద్రమంత్రి అన్నారు.

బరౌనీ కర్మాగారం 1962లో పని ప్రారంభిస్తుంది.

అస్సాం నూనె గనులనుంచి గొట్టాల ద్వారా తీసుకురాబడే "క్రూడ్ ఆయిల్"ను బరౌనీ కర్మాగారం శుద్ధి చేస్తుంది.

ఘురానాహాంగ సిద్దికీ అరెస్టు

[ఆంధ్రజనత ప్రత్యేక విలేఖరి]

హైదరాబాద్, మే 15

పై మానిక దళంలో పైలట్‌గా పని చేసిన అబ్దుల్‌హక్ సిద్దికీ అనే వ్యక్తి పోలీసుకి బయలుదేరి, ఒక ఇంటి తలుపు పగులగొడుతూ ఉండగా గత శుక్రవారంనాడు తెల్లవారుఝామున పోలీసు కు పట్టుపడ్డాడని తెలుస్తున్నది.

సిద్దికీ వస్త్రాలు దోపిడీలు జరిపాడని పోలీసులు భావిస్తున్నారు.

సిద్దికీ వయస్సు 42 సంవత్సరాలని, అతను ఒక మాజీ కలెక్టర్ గారి కుమారుడని, మంచి "షోలా" పురుషుడని, నాట్య శాలలన్నింటిలోను అతనికి మంచిపరిచయ ఉన్నదని తెలిసింది.

(మిగతా 4వ పేజీలో)

టిబెట్ విషయంలో కమ్యూనిస్టుల వైఖరి శ్రీ డాంగే సమర్థన

బొంబాయి, మే 15

టిబెట్ విషయంలో తన పార్టీ అవలంబించిన వైఖరిని పార్లమెంటులోని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎస్. ఎ. డాంగే నిన్నటి రోజున సమర్థించారు.

పై విషయంలో కమ్యూనిస్టేతర పార్టీలు అవలంబిస్తున్న వైఖరిని శ్రీ డాంగే తీవ్రంగా విమర్శించటమే కాకుండా, అసలు టిబెట్ సమస్య అంటూ ఒకటి ఉన్నదని వినటానికే నాకు ఆశ్చర్యంగా ఉన్నదని ఆయన అన్నాడు.

కమ్యూనిస్టుపార్టీ బొంబాయిశాఖ ఆధ్వర్యాన జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ, ప్రధాని నెహ్రూ కూడా ఇటీవల పార్లమెంట్‌లో మాట్లాడుతూ టిబెట్ సమస్య పంచశీల సిద్ధాంతాల ద్వారా పరిష్కరింపబడగలదని అన్నారని శ్రీ డాంగే అన్నారు.

ప్రజా సోషలిస్టుపార్టీ టిబెటన్ వ్యవహారాలలో అవలంబిస్తున్న విధానాన్ని కూడా శ్రీ డాంగే తీవ్రంగా విమర్శించారు.

భారత విమానం కూల్చివేత సంఘటన "దురదృష్ట కరం"

నష్టపరిహారం చెల్లించటం అనవసరమని ఇండియా ప్రభుత్వ ఆక్షేపణకు పాకిస్తాన్ సమాధానం

కరాచీ, మే 15

భారత కాన్‌బెరా విమానాన్ని పాకిస్తాన్ ఫైటర్ విమానాలు కూల్చివేయటం "దురదృష్టకరమైన సంఘటన" గా ఇండియా ప్రభుత్వ ఆక్షేపణకు సమాధానంలో పాకిస్తాన్ ప్రభుత్వం పేర్కొన్నట్టు ఇక్కడ విదేశాంగ శాఖకు సన్నిహిత వర్గాల ద్వారా తెలియవచ్చినది.

అయితే విమానాన్ని కూల్చినందుకు విచారపడినదని, లేఖ ధోరణి వెనుకటి మాదిరిగా తీవ్రంగా గాక క్షమార్పణ పూర్వకంగా ఉన్నదని తెలుస్తున్నది.

ఏప్రిల్ 10 వ తేదీన రావల్పిండి సమీపంలో భారత కాన్‌బెరా విమానాన్ని పాకిస్తాన్ ఫైటర్ విమానాలు కూల్చివేయటం, ఏప్రిల్ 30 వ తేదీన భారత ప్రభుత్వం పాకిస్తాన్ ప్రభుత్వానికి ఆక్షేపణ తెలియజేయటం పాఠకులకు విదితమే ఆకాశంలో 45 వేల అడుగుల ఎత్తున ఉండగా భారత విమానం కూల్చివేయబడినది. విమానం దగ్ధమైనప్పుడు కొన్ని భాగాలు దూరం దూరంగా నిలవేయబడ్డాయి. వైమానికులు పేద్దనాయాలతో ప్రాణాలు దక్కి బైటపడ్డారు.

పాకిస్తాన్ ప్రభుత్వం తన సమాధానాన్ని ఇక్కడ భారత హైకమీషనర్ కార్యాలయంలో అందజేసినది. డిప్యూటీ హైకమీషనర్ శ్రీ కె.వి.పద్మనాభన్ లేఖను న్యూఢిల్లీకి పంపించారు

న్యూఢిల్లీ, మే 15

న్యూఢిల్లీలోని మెస్సర్స్ కోలింగ్ కంపెనీ వారికి భారత ప్రమాణీకరణ సంస్థ ఐఎస్: 789-1956 ప్రకారం యూరైన వాటర్ ప్రూఫ్ పద్ధతిలో సిరా బుడ్డీలపై తమ చిహ్నాన్ని ఉపయోగించుకోవటానికి అనుమతిచ్చింది

ఆధునిక సేద్య విధానాల ప్రాధాన్యం

వ్యావసాయిక సమాచార చర్చా గోష్ఠిలో మంత్రి శ్రీ తిమ్మారెడ్డి వివరణ

హైదరాబాద్, మే 15

ఇండియా వ్యావసాయిక దేశం అయి ఉండి కూడా ఆహార ధాన్యాల విషయంలో కొరవడి ఉండటం సిగ్గు చేటని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి నేడిక్కడ అన్నారు.

రాజధానిలో 10 రోజులపాటు జరుగుతూ గోచరమౌతుందని కూడా శ్రీ తిమ్మారెడ్డి అన్నారు.

నేడిక్కడ వ్యావసాయిక సమాచార గోష్ఠిని ప్రారంభిస్తూ శ్రీ తిమ్మారెడ్డి పై విధంగా అన్నారు.

పై సమావేశాన్ని కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసింది వ్యవసాయ దారులకు ఇటీవలి పరిశోధనా ఫలితాలను అదురుకి పడతులలో ఏ విధంగా అందచేయ వచ్చునే విషయాన్ని గురించి చర్చించటానికి, దేశంలోని వివిధ రాష్ట్రాల వ్యవసాయిక సమాచార శాఖాధికారులు ఇక్కడ సమావేశమై నారు దేశాన్ని ఆహార ధాన్యాల విషయంలో స్వయం సమర్థంగా తయారు చేయటం మన ధర్మమని వ్యవసాయ దారులు, వ్యవసాయ శాఖాధికారులు కూడా భావించాలనిరేపు వారి, భక్తిప్రపత్తులు ఆహారోత్పత్తి అది తరం చేయబడటం సాధ్యం కాగలదని, ఆహార ధాన్యాలదిగుమతులకు వెచ్చించే పై కం రసాయనిక ఎరువులను, యంత్రాల వికిళాలను బుల్‌డోజర్లను, పంట తెగుళ్ళ మందులను తెప్పించుకోవటానికి వినియోగించు నుమంజరుమని, విదేశాలలో దొరకనిపోవటంవల్లనో బుల్‌డోజర్లుమూల పడిపోయినాయని. వాటిని తెప్పించటానికి కేంద్రం పూనుకోవాలని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు.

అధికాహారోత్పత్తిని సాధించవలసిన అవసరం అమితంగా ఉన్న ప్రస్తుత పరిస్థితిలో వ్యావసాయిక కీటకాలు ప్రాధాన్యత నివ్వటం తప్పనిసరిఅని కూడా శ్రీ తిమ్మారెడ్డి అన్నారు. వ్యవసాయ కోత్పత్తికి తగు ప్రాధాన్యత లభించాలంటే కేంద్ర వ్యావసాయిక మంత్రిత్వ శాఖాధిపత్యాన్ని ప్రధాని నెహ్రూ, రాష్ట్ర వ్యవసాయశాఖల ఆధిపత్యాన్ని ముఖ్యమంత్రులు తీసుకోవటం అవసరమనికూడా శ్రీ తిమ్మారెడ్డి ఉద్ఘాటించారు.

వ్యవసాయిక సమాచార శాఖాధికారులు శాస్త్రీయ పరిశోధనలద్వారా సముపార్జించుకున్న జ్ఞానాన్ని వ్యవసాయదారులకు అందచేయటంతోపాటు వారి ప్రస్తుత సమస్యలను, వారు అనుసరించేస్తున్న వ్యవసాయ విధానాలనుగ్రహించాలని, అర్థంచేసుకోవాలనికూడా శ్రీ తిమ్మారెడ్డి అన్నారు.

శ్రీ తిమ్మారెడ్డి ఇంకా ఇలా అన్నారు:

"వ్యవసాయదారులు నిరక్షరాస్యులు కావచ్చు; కాని వారు అనాదిగా అనుసరిస్తూఉన్న వ్యవసాయిక విధానాలు మాత్రం అతిశాస్త్రీయమైనవి. పరిశోధనాలయంలో కనుగొనబడిన విధానాలు, రసాయనిక ఎరువులు, పురుగుమందులు వంటి తెగుళ్ళ మందులు వ్యవసాయదారులకు సరైనవి కావటంలో ఆహారోత్పత్తి అది తరం చేయబడటం సాధ్యం కాగలదని, ఆహార ధాన్యాలదిగుమతులకు వెచ్చించే పై కం రసాయనిక ఎరువులను, యంత్రాల విడిభాగాలను బుల్‌డోజర్లను, పంట తెగుళ్ళ మందులను తెప్పించుకోవటానికి వినియోగించు నుమంజరుమని, విదేశాలలో దొరకనిపోవటంవల్లనో బుల్‌డోజర్లుమూల పడిపోయినాయని. వాటిని తెప్పించటానికి కేంద్రం పూనుకోవాలని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు.

అధికాహారోత్పత్తిని సాధించవలసిన అవసరం అమితంగా ఉన్న ప్రస్తుత పరిస్థితిలో వ్యావసాయిక కీటకాలు ప్రాధాన్యత నివ్వటం తప్పనిసరిఅని కూడా శ్రీ తిమ్మారెడ్డి అన్నారు. వ్యవసాయ కోత్పత్తికి తగు ప్రాధాన్యత లభించాలంటే కేంద్ర వ్యావసాయిక మంత్రిత్వ శాఖాధిపత్యాన్ని ప్రధాని నెహ్రూ, రాష్ట్ర వ్యవసాయశాఖల ఆధిపత్యాన్ని ముఖ్యమంత్రులు తీసుకోవటం అవసరమనికూడా శ్రీ తిమ్మారెడ్డి ఉద్ఘాటించారు.

వ్యవసాయిక సమాచార శాఖాధికారులు శాస్త్రీయ పరిశోధనలద్వారా సముపార్జించుకున్న జ్ఞానాన్ని వ్యవసాయదారులకు అందచేయటంతోపాటు వారి ప్రస్తుత సమస్యలను, వారు అనుసరించేస్తున్న వ్యవసాయ విధానాలనుగ్రహించాలని, అర్థంచేసుకోవాలనికూడా శ్రీ తిమ్మారెడ్డి అన్నారు.

శ్రీ తిమ్మారెడ్డి ఇంకా ఇలా అన్నారు:

"వ్యవసాయదారులు నిరక్షరాస్యులు కావచ్చు; కాని వారు అనాదిగా అనుసరిస్తూఉన్న వ్యవసాయిక విధానాలు మాత్రం అతిశాస్త్రీయమైనవి. పరిశోధనాలయంలో కనుగొనబడిన విధానాలు,

(మిగతా 4వ పేజీలో)

వినోబాను నిరుత్సాహపరచిన పంజాబ్

జలంధర్, మే 15

పంజాబ్ ఆచార్య వినోబా భావేను నిరుత్సాహపరచినట్టు తోస్తున్నది. ఆయన నిరుత్సాహానికి కారణమేమిటో తెలియటం లేదు కాని ఆయన ఉపన్యాసాలకు బట్టి మాత్రం ఈ విషయం స్పష్టమవుతున్నది.

పంజాబ్‌లో ఇక భూదానం అడగరాదని నిర్ణయించుకొన్నట్టు ఆచార్య వినోబా ప్రకటించారు. పాదయాత్రలను కూడా మానివేయటం సంభవమని ఒక ప్రార్థనా సమావేశంలో వెల్లడిచేశారు. మరో సమావేశంలో మౌన వ్రతాన్ని, నిరాహార దీక్షను ప్రారంభించాలని ఆలోచిస్తున్నట్టుకూడా ఆయన తెలియ జేశారు.

భూ దాన, గ్రామదాన తదితర దానాలను అర్థించటమే, శాంతిదూత ఆచార్య వినోబా మంత్రంలో గురుద్వారాల సమస్యలో, భాషా సమస్యలో మధ్యవర్తిత్వం వహించటానికి కూడా ప్రయత్నించి విఫలులైనారు.

జమ్ము, కాశ్మీర్‌ల నుంచి తిరిగివచ్చి, పంజాబ్ పర్యటన పూర్తి చేసుకొన్న తర్వాత శ్రీ వినోబా కొంతకాలం పాటు అజ్ఞాతవాసంలోకి వెళ్ళిపోవచ్చునని ఇక్కడ పరిశీలకులు భావిస్తున్నారు. అయితే అజ్ఞాతవాసం నుంచి ఆయన మరికొద్ది కాలం కరమైన కార్యక్రమాన్ని తీసుకొని రావచ్చునని కూడా వారు భావిస్తున్నారు.

విజయవాడలో గోయంకా వ్యతిరేక ప్రదర్శనలు

జర్నలిస్టుల ఆందోళన సహేతుకమైనదేనని శ్రీ నార్ల ప్రకటన

విజయవాడ, మే 15

"ఆంధ్రప్రభ" ప్రచురణ హక్కులను "టైమ్స్ కంపెనీకి బదిలీ చేస్తూ శ్రీ రామ్‌నాథ్ గోయంకా తీసుకొన్న చర్యకు వ్యతిరేకంగా గత 12వ తేదీ నుంచి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్, మద్రాసు జర్నలిస్టుల యూనియన్, ఎక్స్‌ప్రెస్ న్యూస్‌పేపర్ ఉద్యోగుల యూనియన్ కలసి సంయుక్తంగా ప్రత్యక్ష చర్యలు ప్రారంభించాయి.

పై మూడు యూనియన్‌ల ప్రతినిధులు, ఎక్స్‌ప్రెస్ కంపెనీనుంచి తొలగించబడిన ఉద్యోగులు "ఆంధ్రప్రభ" కార్యాలయం పెట్టటానికి ఉద్దేశించబడిన భవనం ముందు ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్‌కు చెందిన ఆస్తిని కొత్తగా ఏర్పాటు చేయబడిన ఆంధ్రప్రభ ప్రైవేట్ లిమిటెడ్‌కు చట్ట వ్యతిరేకంగా బదిలీ చేస్తున్నందుకు నిరసన కార్యక్రమాన్ని తెలుపుతున్న పతాకాలను చేత పట్టుకొని ప్రదర్శనలు జరుపుతున్నారు.

కొద్ది రోజుల్లోనే ఈ ప్రదర్శకులకు స్థానిక ఫ్యాక్టరీలకు, పారిశ్రామిక సంస్థలకు చెందిన సుమారు 500 మంది కార్మికుల మద్దతు లభించినది. విజయవాడ నగర కార్మిక సమితి, ప్రెస్ వర్కర్స్ యూనియన్, రిక్షా డ్రైవర్ల యూనియన్ కూడా ప్రదర్శకులకు బలపరచినవి.

మే 12 వ తేదీన ప్రదర్శనల అనంతరం మద్రాసు జర్నలిస్టుల యూనియన్ అధ్యక్షులు శ్రీ ఎమ్.పి.ఎస్. శాస్త్రి ప్రదర్శకులను ద్దేశించి ప్రసంగించారు.

ఆంధ్రప్రభ సంపాదకులు జ్యోతిష్యులు శ్రీ నార్ల వెంకటేశ్వరరావు గారు ఒక ప్రకటనలో మేనేజ్‌మెంటు వారి చర్యలపట్ల, వారిస్వ జూపుతున్న వాగ్దానాలపట్ల ఉద్యోగులు ప్రకటిస్తున్న

(మిగత 4వ పేజీలో)

వరంగల్‌లో వైద్య కళాశాల స్థాపన యత్నాలకు విఘాతం

ప్రభుత్వం వద్దకు రాయబారం వెళ్ళాలని జిల్లా ప్రముఖుల యోచన

(ఆంధ్ర జనత విలేఖరి)

వరంగల్, మే 14

జూలై ఒకటవ తేదీనుండి ఇక్కడ ప్రారంభిస్తారనుకున్న "తెలంగాణా ప్రాంతీయ వైద్య కళాశాల" మళ్ళీ వెనక్కిపోగల పరిస్థితి ఏర్పడినట్లు నిశ్చయనీయంగా తెలుస్తున్నది.

ఈ కళాశాల ప్రారంభించడానికి ప్రజలు 6 లక్షల నివ్వవలెనని ప్రభుత్వం మొదట్నుంచీ కచ్చితమైన షరతు పెట్టింది. ఇప్పుడూ ఆ షరతునే పునస్కరణ చేసినందున నిధి సేకరణ కమిటీ గట్టి చిక్కు వచ్చింది.

జిల్లా కలెక్టర్ అధ్యక్షులుగా, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కార్యదర్శిగా శాసనసభ్యులూ, పార్లమెంటు సభ్యులు, తదితర ప్రముఖులు సభ్యులుగాగల ఒక నిధి సేకరణ సంఘం చేశారు. ఈ సంఘంలోని శాసన సభ్యులు మున్నగు వారు నిధి సేకరణకు ఏనాడూ ప్రయత్నించనే లేదని తెలిసింది ఒక్క వరంగల్ జిల్లా మండి తప్ప మరో జిల్లానుండి ఒక్కపైసా కూడా ఇంకిక రాలేదు. పోలేనిమాటారల నృత్య నాటక ప్రదర్శనాల ద్వారా "హెక్కెమాలికానా" ద్వారా దేవస్థాన కమిటీల, ఫారెస్టు కంట్రాక్టర్ల, విరాళాలద్వారా ఇప్పటికి బాదాపు 8 లక్షల వరకు నిధి సేకరించబడింది. పిందలివారు ఉచితంగా ఇచ్చిన భవనాలు ఈ కళాశాలకు తగినవేనని ఇటీవల పరిశీలించిన సర్వే కమిటీ నమ్మతి తెలిపింది. కమ్మం పురపాలక సంఘంవారు ఇస్తామన్న 10 వేలనూ, వరంగల్ పురపాలక సంఘం వారిస్తామన్న 15 వేలనూ ప్రభుత్వం అంగీకరించలేదు కచ్చితంగా ఈ 6 లక్షలు ప్రజే ఇవ్వాలన్నది ప్రభుత్వం అందువల్ల వరంగల్ జిల్లా బోర్డు వారిస్తారని ఆశించిన లక్ష రూపాయల విరాళం కూడా రాకుండా పోయింది.

జూలైనాటికి కళాశాలస్థాపిస్తే వచ్చే సంవత్సరం వరకు మిలిగిన రెండు లక్షల డబ్బు పోగు చేయగలమని ప్రభుత్వానికి నచ్చచెప్పటానికి శాసన సభ్యులు రాయబారంగా వెళ్ళాలని శ్రీ టి. యస్. మూర్తిగారు చేసిన సూచనను కళాశాల సంఘం ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది. త్వరలోనే పాలకవర్గ సర్వసభ్య సమావేశాన్ని పిలిచి అందులోని శాసనసభ్యులను, తదితరులను ప్రభుత్వం వద్దకు రాయబారం పంపుతారని తెలుస్తున్నది.

స్వస్తిక్ కంపెనీ మూసివేత

(ఆంధ్రజనత ప్రత్యేక విలేఖరి)

హైదరాబాద్, మే 15

స్వస్తిక్ బాయిల్స్ సూన్యఫాక్టరింగ్ కంపెనీ వారు నిన్నటి రోజున ఒ గంటసేపు పనిముట్లు తీసివేసి మూసివేయటంవల్ల అధికారులు పై కంపెనీని మూసివేయటం జరిగింది

పై కర్మాగారంలో సుమారు 10 మంది కార్మికులు పనిచేస్తున్నారు.

పై ప్రతిష్టంభనను పరిష్కరించటానికి కార్మిక శాఖాధికారులు కార్మిక సంఘంతోను, యజమానులతోను సంప్రదింపులు జరుపుతున్నారని తెలుస్తున్నది.

న్యూఢిల్లీ, మే 15

భారత వైమానిక దళాధిపతి ఎయర్ మార్షల్ ముఖర్జీ ఇండోనేషియా, బర్మా, సింగపూర్ మలయా దేశాల పర్యటనను ముగించుకొని నేడు స్వదేశానికి తిరిగి వచ్చారు.

ఇండియా-చైనా సంబంధాలు

బాగుపరచటానికి రష్యా మధ్యవర్తిత్వం వహించ వచ్చునట

బెర్లిన్, మే 15

టిబెట్ సమస్యను పురస్కరించుకొని ఇండియా చైనాల మధ్య ఏర్పడిన కలతలను దూరం చేయటానికి రష్యా మధ్యవర్తిత్వం వహించవచ్చునని తెలుస్తున్నది.

కృశ్చేవ్ తగు సమయంకోసం ఎదురు చూస్తున్నట్టు మాస్కోనుంచి ఇప్పుడే తిరిగి వచ్చిన నాఫన్ విలేఖరి తెల్పుతున్నాడు. ఆయనకు రాజకీయ వేత్తల నడుమ ఈ సమాచారం అందినదట

చైనా కారణంగా భారతదేశం పశ్చిమ రాజ్యాల కూటమి వైపుకు మొగ్గటం అంటిది జరిగినట్టయితే అయన తన మధ్యవర్తిత్వం ప్రారంభిస్తాడట.

చైనా, ఇండియాల మధ్య సంబంధాలను తిరిగి ఒక్కటిగాని అంతర్జాతీయ కమ్యూనిజం ప్రతిష్ఠను తిరిగి సంపాదించుకోవటమే రష్యా లక్ష్యమని తెలుస్తున్నది.

టిబెటన్ సమస్యపై శ్రీ నెహ్రూతో కృశ్చేవ్ అనేకసార్లు ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపినట్టు తెలుస్తున్నది.

తాజావార్తలు

న్యూఢిల్లీ, మే 15

కాలువ నీటి వివాదం పరిష్కారానికాను ప్రపంచబ్యాంకు చేసిన సరికొత్త ప్రతిపాదనలను భారత ప్రభుత్వం తిరస్కరించినట్టు నేడిక్కడ తెలియవచ్చినది.

ప్రపంచ బ్యాంక్ అధ్యక్షులు శ్రీ బ్లాక్ రేపు కరాచీ వెళ్ళి పాకిస్తాన్ ప్రభుత్వంతో చర్చలు కొనసాగిస్తాడు.

వికారినామ సంవత్సరం

శనివారం, మే 16, 1959
వైశాఖ శు॥ అష్టమి
అష్టమి ఉ॥ 8-11
మ॥ శ॥ 7-7
వర్జ్యం ఉ॥ 7-09 మొ॥వ॥రా॥ 2-27 మొ॥

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబర్లు
సంపాదక వర్గం: 4402
మేనేజ్ మెంట్: 4960

శనివారం, మే 16, 1959

దక్షిణాఫ్రికా పొగరు

దక్షిణాఫ్రికాతో దౌత్య సంబంధాలు పునరుద్ధరింపబడే అవకాశం లేదని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ విలేఖరుల గోష్ఠిలో స్పష్టం చేసారు నిజానికి, ఈ విషయంలో శ్రీ నెహ్రూ బట్టి వైఖరిని అవలంబించటంలో ఆశ్చర్యం లేదు. దౌత్య సంబంధాల పునరుద్ధరణకు దక్షిణాఫ్రికా ప్రధాని పెట్టిన షరతులను ఆత్మాభిమానంగల ఏ దేశం అంగీకరించజాలదు దక్షిణాఫ్రికా పార్లమెంట్‌లో ప్రతిపక్ష నాయకుడు అడిగిన ప్రశ్నలకు దొలకతిరుగుడు సమాధానమిస్తూ, దక్షిణాఫ్రికా భారతీయుల సమస్య,దక్షిణాఫ్రికా ప్రభుత్వం అనుసరిస్తున్న జాతి విచక్షణ విధానం దక్షిణాఫ్రికా అంతరంగిక విషయాలని అంగీకరించిన పక్షంలో ఇండియాతో దౌత్య సంబంధాల పునరుద్ధరణ విషయమై సంప్రదింపులకు అభ్యంతరం లేదని, అట్టి అవకాశం ఏర్పడినట్లయితే తన ప్రభుత్వం ఎంతైనా హర్షించగలదని దక్షిణాఫ్రికా ప్రధాని అన్నారు. దీని అంతరార్థం ఏమిటంటే ఇండియా జాతి విచక్షణ విధానాన్ని, దక్షిణాఫ్రికా ప్రభుత్వం ఆ దేశంలోని భారతీయులపట్ల అనుసరిస్తున్న అమానుష విధానాన్ని ఇండియా అంగీకరిస్తేనే దక్షిణాఫ్రికా దౌత్య సంబంధాల పునరుద్ధరణ విషయమై ఆలోచిస్తుందన్న మాట! ఇండియా పరోక్షంగా కాని, ప్రత్యక్షంగా కాని జాతి విచక్షణ విధానాన్ని అంగీకరించటం కల్ల అని శ్రీ నెహ్రూ కచ్చితంగా ప్రకటించారు. శ్వేతేతర వాసుల విషయంలో అనాగరికంగా ప్రవర్తించటం అనేదానికి దక్షిణాఫ్రికా స్వస్తి చెప్పనప్పుడు, దక్షిణాఫ్రికాకు వ్యతిరేకంగా లోగడ విధించిన నిర్బంధాలను విధించ వలసిన అవసరం ఇండియాకు లేదు.

తెలంగాణా ప్రాంతీయ వైద్య కళాశాల

అనుకొన్న ప్రకారం వరంగల్‌లో వచ్చే జూలై ఒకటవ తేదీన వైద్య కళాశాల ప్రారంభం కాకపోతే, తెలంగాణా ప్రజలలో తీవ్ర అసంతృప్తి చెలరేగ గలదని ప్రత్యేకించి చెప్ప వలసిన పని లేదు కాని, ప్రభుత్వం విధించిన షరతులను పరిశీలిస్తే, నిర్ణీత తేదీన కళాశాలకు ప్రారంభోత్సవం జరుగ గలదని నమ్మకం కుదరటం లేదు. ప్రజలు 5 లక్షల రూపాయలు వసూలు చేసి ఇవ్వాలని ప్రభుత్వం కోరింది కాని మొదటి పోస్టింగ్‌తో నిధి సేకరణ సంఘాన్ని ఏర్పాటు చేసినప్పటికీ ఇప్పటి వరకు 3 లక్షల రూపాయలు మాత్రమే వసూలైనవి. అంటే, ఈ మొత్తంలో హెచ్చు భాగం వరంగల్ జిల్లాలోనే వసూలైనది. ఇతర జిల్లాలలో తగినంత ధనం వసూలు కాకపోవటం నిజంగా విచారకరమే. మరొక నిరుత్సాహ కరమైన విషయం ఏమిటంటే, కొన్ని పురపాలక సంఘాలు ఉదారంగా విరాళాలు ఇవ్వటానికి సిద్ధ పడినప్పటికీ, ప్రభుత్వం అందుకు అనుమతి ఇవ్వలేదట పరిపాలనా సంబంధమైన నియమావళి దృష్ట్యా పురపాలక సంఘాలకు అనుమతి నిరాకరించటం అనివార్యమని ప్రభుత్వం భావించిన పక్షంలో, లోగడ విధించిన షరతుతో నిమిత్తం లేకుండా – అంటే వసూళ్ళలో కొంత తగ్గుదల ఉన్నప్పటికీ–కళాశాల స్థాపన జరిగేటట్టు చూడ వలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది.

ఎన్.జి.ఓ. ల లక్ష్య సాధనకు కార్యక్రమం ఏర్పాటు

సంయుక్త కార్యాచరణ సంఘానికి రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి

హైదరాబాద్, మే 14

ఆంధ్ర ప్రదేశ్ ఎన్.జి.ఓ. ల సంఘం రాష్ట్ర కమిటీ గత ఆదివారంనాడు చిత్తూరులో సమావేశమై, వేతనాల సంఘంనివేదిక పైన, "క్విట్ వర్క్‌డే" ప్రదర్శనల విషయంలోను పరిష్కరింపబడవలసిన ప్రముఖ సమస్యలు జూన్ 15 వ తేదీలోగా రాజీ మార్గాన పరిష్కరింపబడగలవేమో చూడటానికి నిర్ణయించుకున్నట్టు ప్రకటించింది

ఎన్.జి.ఓ. ల కనీసపు కోర్కెలను సాధించే నిమిత్తం సంయుక్త కార్యాచరణ సంఘం సత్వరంగా ఒక కార్యక్రమాన్ని తయారు చేయాలని కూడా పై సంఘం కోరింది.

జూలై ప్రారంభంలో అఖిల భారత ఉద్యోగుల సమ్మేళనం జరపటానికి పై కమిటీ నిర్ణయించుకున్నది.

దక్షిణ మండల ఎన్.జి.ఓ.ల ఫెడరేషన్ మే 31 వ వారంలో విజయవాడలో సమావేశం కానున్నది.

ఇల్లెందు తాలూకాలో కమ్యూనిస్టుల దౌర్జన్యం

శ్రీ దమ్మిలాల్ ప్రకటన

ఖమ్మం, మే 14

ఇల్లెందు తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ దమ్మిలాల్ ఈ క్రింది విధంగా ప్రకటిస్తున్నారు:

"ప్రస్తుతం జరుగుతూన్న పంచాయతీ ఎన్నికలలో ఎక్కడ చూచినా కమ్యూనిస్టుపక్షంవారు ఘోరమైన పరాజయం పాలవుతున్నారు. ప్రజల్లో నానాటికీ క్షీణిస్తున్న బలానికి దారి తెన్నూ తెలియక చివరికి దౌర్జన్య పద్ధతులకి పూనుకొంటూన్నారు.

"ఈసందర్భంగా ఇటీవల కమ్యూనిస్టు దుండగులు రాత్రులు ముఠాలుగా ఏర్పడి గ్రామాలలో తిరుగుతూ కాంగ్రెస్ కార్యకర్తలను, సానుభూతిపరులను రాళ్ళతో, కర్రలతో కొట్టి హింసిస్తూన్నారు. ఇండ్లమీద రాళ్ళురువ్వుతూ ప్రాణభీతి కలిగిస్తున్నారు. అనుదినం ఇలా విధ్వంసకర చర్యలు ఈ తాలూకాలో హద్దుమీరిపోతున్నవి.

"కమ్యూనిస్టులు ఈ విధమైన చర్యలతో ఎన్నికలలో విజయం సాధించగల మనుకున్నట్లయితే అది వారి అపోహ మాత్రమే ఇక్కడి ప్రజలు వారివల్ల, వారి ఘాతుక కృత్యాలవల్ల చాలా విసిగి ఉన్నారు. ఊటుకూరు తదితర గ్రామాదుల్లో జరిగిన దెబ్బలాటలలో అక్కడి అమాయకులైన ప్రజలచేత ఎన్నుకోబడ్డ కానన సభ్యుడు శ్రీ కె. ఎల్. నర్సింహారావు స్వయంగా తాను కనీస బాధ్యతలను విస్మరించి, ప్రభుత్వ చట్టాన్ని అవమానపరచి కర్రలతో దెబ్బలాటకు దిగి ఓటర్లమీద దాడి చేశాడు.

"ప్రభుత్వం తక్షణ చర్య తీసుకొన గోరుచున్నాను, లేనిచో నీ చర్యలు మరింత పట్టరానివిగా ఎప్పుడైనా అవకాశం ఉన్నది."

— మా. వి.

అచ్చంపేటలో పూర్వ విస్తరణ కేంద్రం

హైదరాబాద్, మే 14

1959 తొలి నిరిసలో ప్రభుత్వం మహబూబ్‌నగరం జిల్లా అచ్చంపేట లోనూ ఈ విధానం నిర్వహణకు సమీపించి సమస్యలన్ని సాధించడానికి ప్రస్తుత సమస్యల పరిష్కారానికి సూచనలు చేసేందుకు ఒక కేంద్ర సంఘాన్ని నెలకొల్పే విషయమై భారత ప్రభుత్వ తీవ్రంగా ఆలోచిస్తున్నది.

మద్య నిషేధంవల్ల ప్రభుత్వానికి ఆదాయం బాగా తగ్గిపోతుందని కొందరు తరుచుగా వాదిస్తూ ఉంటారు. ఈ అభిప్రాయంతప్పనీ ఇది కేవలం అపోహ అనీ విచారణ సంఘం స్పష్టం చేసింది ప్రస్తుతం భారతదేశంలో సారాయి వాడకంపై ఎక్సైజు పన్ను ద్వారా వస్తున్న ఆదాయం రు. 430 మిలియన్లు పైచెప్పు మద్యపానంవల్ల అయ్యే మొత్తం ఖర్చు సాలీనా రు. 1400 మిలియన్లు. మద్య నిషేధాన్ని పూర్తిగా అమలు జరపడం వల్ల రాష్ట్రాలకు సాలీనా రు 400 మిలియన్లు నష్టం వస్తే, ప్రజలు సాలీనా రు 1,000 మిలియన్లు ఆదాచేయకలుగుతారు. ఈ మొత్తం ప్రజలజీవన వ్యయప్రమాణాన్ని పెంపొందించడానికి సాయపడుతుంది ఆర్థికంగా నష్టపరుస్తుందన్న అపోహతో మద్యనిషేధాన్ని వదులుకోడం పెద్ద పొరపాటు. భారత దేశంలో ఈ విధానం అమలు జరిపిన అన్నిచోట్లా ప్రజల ఆర్థిక సాంఘిక జీవితం మెరుగైనదనడంలో సందేహంలేదు. ముఖ్యంగా కార్మిక వర్గాలకు మంచి ప్రయోజనం కలుగుతుంది. వారు ఇప్పుడు సుష్టుగా అయిన భోజనం చేస్తూ, కొత్త బట్టలు పాత్రలు కొనుక్కుంటూ, పిల్లలకు చదువు చెప్పించుకుంటున్నారు.

దొంగతనంగా సారాయి తయారీ

దేశంలో దొంగ సారా తయారీ ఎక్కువగా జరుగుతున్నందున మద్య నిషేధం విజయవంతం కాలేదని కూడా అనడం కద్దు. ఇది వాస్తవం కాదు. మద్య నిషేధం విచారణ సంఘం విచారణల ఫలితంగా దొంగ సారాయి తయారీ నూటికి 15 వంతులు మాత్రమే నని తేలింది. దీనిని అరికట్టడానికి ప్రతి రాష్ట్ర ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటున్నది మద్య నిషేధ నిబంధనలు ఎట్టిష్టం చెసి, నేరస్తులపై ఇప్పటికంటె తీవ్రమైన చర్యలు తీసుకునే విధంలో ఈ నేరాలు తగ్గగలవని మద్రాసు, బొంబాయి రాష్ట్రాల అనుభవాలు మన్నట్టి తెలుస్తుంది. దొంగతనాలు, సంఘ విద్రోహాల నిరోధక చట్టాల అమలులో కొంతవరకూ ఇట్టి లోటుపాట్లు వున్నాయి అంతమాత్రం చేత ఆ చట్టాలను రద్దుచేయలేదు, అదేవిధంగా మద్య నిషేధ నేరాల దృష్ట్యా ఈ విధానాన్ని మరింత చురుకుగా అమలు జరిపాలి.

మద్యనిషేధాన్ని విమర్శించే కొందరు మోతాదులో మద్యపానాన్ని అనుమతించడమే దీనికి తరుణోపాయమని వాదిస్తున్నారు. ప్రపంచ దేశాలన్నీ గడించిన అనుభవాన్ని బట్టి మద్యాన్ని సేవించే అలవాటును క్రమంగా గాని, దఫాలవారీగాని వదులుకోవడం సంభవమని తేలింది ఈ అలవాటును వున్నట్టుండి పూర్తిగా మానుకోవాలనీ, అందుకు స్థిర సంకల్పం కావాలని సమర్థులైన వైద్యులే చెపుతున్నారు. ఈ దృష్ట్యా మోతాదులో క్రాగడం అనేది ఎట్టి ప్రయోజనం కలిగించదు. మానేటపుడు ముందు మద్యాన్ని అలవాటు చేసుకుంటాడనీ, ఆ తర్వాత మద్యమే మానవుణ్ణి అలవాటు చేసుకుంటుందనీ ఒక నైతిక దేశపు సామెత ఉంది. మద్యపాన సమస్యకు సరైన పరిష్కారం మద్య నిషేధాన్ని అమలు జరపడమే

మద్య నిషేధాన్ని అన్ని రాష్ట్రాలలోనూ జాతీయ స్థాయిలో దశలవారీగా అమలు జరిపడం అత్యవసరం. ఇరుగుపొరుగు రాష్ట్రాలలో పాటుకంగా ఈ విధానాన్ని అమలుజరిపితే, ఒకటి, రెండు రాష్ట్రాలలో దీనిని పూర్తిగా అమలుజరిపడం సాధ్యం కాదు. సరిహద్దులలో దొంగ రవాణా బాగా సాగి, విధానం యొక్క ప్రధాన లక్ష్యమే దెబ్బతినుంది. భారత ప్రభుత్వం త్వరలో నెలకొల్పనున్న కేంద్ర మద్యనిషేధ సంఘం ఈ విధానాన్ని దేశమంతటా జయప్రదం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలన్నీ ఒకేరకం చర్యలు తీసుకోవాలని ఆశిస్తున్నాను. మద్యనిషేధ విధానం కేవలం నైతిక సంబంధమైనదే గాక ఆర్థిక, సాంఘిక ప్రయోజనాలు చేకూర్చే విధానమని నా విశ్వాసం.

నల్లొండ పట్టణానికి నీటి సప్లై పథకం

ప్రభుత్వం మంజూరు

నల్లగొండ, మే 14

నల్లగొండ పట్టణానికి నీటి సరఫరా పథకానికి రు 15 లక్షల రూపాయలు ఖర్చు కాగల ఒక పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదించినట్టు స్థానిక ఇంజనీర్ శ్రీ కృష్ణారావు నిన్నటి నిన్న వెల్లడించారు.

నల్లగొండకు ఆరుమైళ్ళ దూరంలోగల ఆయన వెల్లడించారు.

మద్యనిషేధం: ఆర్థిక ప్రయోజనాలు

మహాత్మాగాంధీ 1920 వ సంవత్సరంలో భారత రాజకీయోద్యమంలో చురుకైన పాత్రను వహించినప్పటినుంచీ మద్యపాన నిషేధ విధానం నిర్మాణాత్మకమైన సారాయి దుకాణాలవద్ద దేశ వ్యాప్తంగా అప్పుడు పికెటింగు కొనసాగింది, ఈ సందర్భంలో అనేకులు జైళ్ళకు వెళ్ళారు.

రచన:
శ్రీ శ్రీమన్ నారాయణ్

మహాత్ముడు మద్యనిషేధానికి అత్యధిక ప్రాముఖ్యం ఇచ్చారు. 1931 లో లార్డ్ ఇర్విన్‌తో భారత రాజకీయ ఉద్యమం విషయంలో రాజీకుదుర్చుకొనేటప్పుడు జరిగిన సంప్రదింపులలో సారాయి, కల్లుదుకాణాల వద్ద పికెటింగుచేసే హక్కు తమకు వున్నదని చెప్పారు.

1937 లో రాష్ట్ర స్వయం పాలనాధికారం ఇవ్వడంలో కాంగ్రెస్ మంత్రి వర్గాలు ఏడు రాష్ట్రాలలో అధికారాన్ని చేపట్టి కొన్ని నిర్ణీత ప్రాంతాలలో మద్య నిషేధాన్ని అమలు జరపడం ప్రారంభించాయి. ఈ విధానం అమలు ప్రారంభించబడిన మొదట రాష్ట్రం మద్రాసు రాష్ట్రం. తర్వాత బొంబాయి రాష్ట్రంలో ప్రవేశపెట్టారు. 1939 లో రెండవ ప్రపంచ యుద్ధం రావడం, వలాయి ప్రభుత్వ యుద్ధ విధానానికి అసమ్మతిగా అన్ని రాష్ట్రాలలోని కాంగ్రెస్ మంత్రి వర్గాలు రాజీనామా చేయడంతో మద్యపాన నిషేధ విధానం ముందుకు సాగలేదు. ఆతర్వాత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారత రాజ్యాంగం 47వ అధ్యాయంలోని ఆదేశ సూత్రాలలో మద్యపాన నిషేధ విధానం చెప్పబడింది.

దేశవ్యాప్త కార్యక్రమం

మద్యనిషేధాన్ని దేశమంతటా అమలు జరపడానికిగాను ఒక జాతీయ కార్యక్రమాన్ని రూపొందించేందుకు గాను ప్రణాళికా రచనా సంఘం 1954 డిసెంబరులో మద్యపాన నిషేధ విచారణ సంఘాన్ని నెలకొల్పింది. మద్య నిషేధాన్ని ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న, తీసుకుంటున్న చర్యలూ, ఈ విధానం నిర్వహణలో ఎదురయ్యే ప్రత్యక్ష సమస్యలూ, వంటిలపరిశీలన కార్యక్రమాన్ని ఏవిధంగా ఏ దశలలో అమలు జరపాలో సూచించడం ఆ విచారణ సంఘం కర్తవ్యం. ఆ సంఘం చేసిన అనేక సిఫార్సులు ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చారు. మద్య నిషేధం ద్వితీయ ప్రణాళికలో అంతర్భాగం కావాలని, దేశ వ్యాప్తంగా యీ విధానాన్ని చురుకుగానూ, సత్వరంగా నూ అమలు జరిపేందుకు ప్రణాళికా రచనా సంఘం సముచితమైన కార్యక్రమాన్ని రూపొందించాలని కోరుతూ 1956 మార్చిలో లోక్ సభ ఒక అనధికార తీర్మానాన్ని ఆమోదించింది.

1956 నుంచి ఒకటి, రెండు రాష్ట్రాలు మినహాగా అన్ని రాష్ట్రాలు మద్య నిషేధాన్ని దశలవారీగా అమలు జరపడానికి అనేక చర్యలు తీసుకున్నాయి. 1959 వ సంవత్సరం ఆఖరుకు దేశంలోని నూటికి 83 వంతుల ప్రాంతంలోనూ, నూటికి 42 వంతుల ప్రజలలోను యీ మద్యనిషేధం అమలుజరిపారు. మద్రాసు, బొంబాయి రాష్ట్రాలలో యావత్తు ప్రాంతంలోనూ యీ విధానాన్ని అమలు జరిపారు. మిగతా రాష్ట్రాలలో కొన్నికొన్ని ప్రాంతాలలోమాత్రం ప్రవేశ పెట్టారు. హోటళ్లు, క్లబ్బులు, విశాల మందిరాలలోనూ మద్యపానాన్ని నిషేధిస్తూ రాజస్థాన్ ఢిల్లీ యూనియన్ ప్రాంతం ఉత్తర్వులు జారీ చేశాయి. నల్లమందు వాడకం 1956 ఏప్రిల్ 1 వ తేదీనుంచి దేశ వ్యాప్తంగా నిషేధించారు.

మద్యనిషేధం ప్రయోజనాలను ప్రజలకు తెలియజేయడానికి అన్ని రాష్ట్రాలలోనూ తీవ్ర ప్రచారం కొనసాగించబడింది. మద్యపాననిషేధ వారోత్సవాలు దేశ వ్యాప్తంగా జరిపి, సభలు ఏర్పాటుచేసి మద్యపానం వల్ల కలిగే నష్టాలను, మద్యనిషేధం వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజెప్పారు. చవుకగా లభించే మత్తు కలిగించే పానీయాల తయారీ విషయంలో పరిశోధనలు సాగించారు. వివిధ రాష్ట్రాలలో మద్యం విస్తరణ కేంద్రాన్ని మూసివేసింది. ఇది యీ జిల్లాలో గిరిజనులు, ముఖ్యంగా గిరిజనులు వున్నకారణంతో తొలి కేంద్రం ఈ కేంద్రంలో 4,145 చదరపు మైళ్ళ విస్తీర్ణంగల ప్రదేశము, 4,9765 మంది ప్రజలు వుంటారు. ఈ జిల్లాలో అమరాజాను సేవ భూమి గిరిజన ప్రాంతమయి వున్నది. కృష్ణా నదికి పుత్తరానగల యీ కొండ ప్రాంతంలో చెంచులు నివసిస్తారు ఈ కేంద్రం యీ మధ్య ఆఖరి వారంలో ప్రారంభింపబడినదని భావించబడుతున్నది.

సంపాదకీయ లేఖలు

ప్రతి మునిసిపాలిటీకి చౌకధరల దుకాణాలు

అయ్యా!

ఆహార్యం, అవసరాలు పెరిగి నిత్య జీవితావసరవస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నవి. సామాన్య ప్రజలు ఈ ధరలను భరించలేక రోజుకు ఒకపూట భోజనంతో జీవితం గడపవలసి వస్తూన్నది.

పట్టణములలో నివసిస్తూన్న మధ్యతరగతి ప్రజల పరిస్థితులు మరింత అధ్వాన్నంగా మారినవి అవసర ధాన్యాల ధరలను ప్రభుత్వం నియంత్రణలో అదుపులో పరిస్థితులు విషమించగలవు.

మన రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేసిన నిర్ణయం ప్రకారం చౌక బియ్యంకిరోసిన్ యేర్పాటును హైదరాబాద్, సికింద్రాబాద్, విజయవాడ, విశాఖ పట్టణానికు మాత్రమే పరిమితం చేసినట్లు తెలుస్తూన్నది.

రాష్ట్ర ప్రభుత్వం చూపించిన ఈ విచక్షణ కారణంగా లక్షలాది సామాన్య ప్రజలకు చౌకబియ్యం దిపోల సౌకర్యం లేకుండా పోతూన్నది–ఇది చాలా అన్యాయం.

రాష్ట్రం మొత్తంమీద కార్మిక,మధ్యతరగతి ప్రజానీకం అనుభవిస్తూన్న కష్టాలను దృష్టిలో పెట్టుకొని, ప్రభుత్వం తన నిర్ణయాలను మార్చుకొని–ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని మున్సిపల్ పట్టణాలలోను, మేజర్ పంచాయతీలోను వెంటనే చౌకబియ్యం డిపోలను ఏర్పాటు చేయించుటద్వారా ప్రస్తుత విషమ పరిస్థితులను చక్కదిద్దవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నాను.

పాలాటి అప్పారావు
(అధ్యక్షుడు, 1వ మండల కాంగ్రెస్ కమిటీ)

గుంటూరు పట్టణం గాంధీ నగర్‌లో ప్రాథమిక పాఠశాల

అయ్యా!

గుంటూరు, గాంధీనగర్‌లో ప్రాథమిక పాఠశాలలేదు గాంధీనగర్‌లో బడి యీడుగల్గిన బాలబాలికలు 400 మంది పిల్లలున్నారు సదరు పిల్లలందరు చదువులేక చెడిపోవు చున్నారని. మా పేట వారందరము కలసి, శ్రీ కుసుమ హరనాథ విద్యాసంఘము,అనే పేరుతో ఒక కమిటీగా ఏర్పడి, కమిటీ రిజిస్టరు చేయించి, ప్రజా సహకారముతో తి. 2-10-57 నుండి ఒక ప్రాథమిక పాఠశాలను నడుపు చున్నాము సదరు పాఠశాలలో 214 మంది బాలబాలికలు చదువుచున్నారు. సదరు స్కూలుకు రికగ్నిషను యివ్వవలసినదిగా విద్యాశాఖ వారిని కోరగా స్కూళ్ళ డిప్యూటీ ఇనస్పెక్టరువారు పక్క స్కూలుకు విజిట్ చేసి రికగ్నిషన్ యివ్వవలసినది గారిక మొదు చేసియున్నారు పై విషయములు డి. యి ఓ. గారికి ఎన్నో పర్యాయములు చెప్పి స్కూలును చూచి రికగ్నిషనుకు సిఫార్సు చేయవలసినదిగా కోరియుంటిమి. గాంధీనగర్‌లో 400 మంది బడియీడు గల్గిన పిల్లలున్నారని యు, స్కూలుకు రికగ్నిషను యివ్వవలసినదిగా శ్రీ జి. రామస్వామిరెడ్డి, యం. యల్. ఏ గారున్నూ, శ్రీ టి. జాలయ్య యం యల్. ఏ. గారున్నూ, శ్రీ కొత్త వెంకటేశ్వర్లు టౌను కాంగ్రెసు ప్రెసిడెంటు గారున్నూ, మున్సిపల్ కౌన్సిలర్లు 21 మందిన్నూ ఎన్నో పర్యాయములు కోరినను డి. యి. ఓ. గారు స్కూలును యింతవరకు చూచి యుండలేదు రికగ్నిషనుకు సిఫార్సు చేసి యుండలేదు. ప్రభుత్వము వారు యస్. ఎస్. యల్. సి. వంకు ఉచిత విద్య నివ్వవలసినదనియు, 250 జనాభా గలిగిన ప్రతి గ్రామములో ప్రాథమిక పాఠశాల పెట్టవలయుననియు చెప్పు యీ రోజుల్లో 400 మంది బడి యీడుగల పిల్లలున్న గాంధీనగర్‌లో ప్రజా సహకారముతో తి. 2-10-57 నుండి నడుపబడుచున్న శ్రీ కుసుమ హరనాథ ప్రాథమిక పాఠశాలకు రికగ్నిషను యివ్వకుండుట చాలా ఆశ్చర్య కరముగా యున్నది. గౌరవ ప్రభుత్వము వారు యీ పై విషయము లన్నియు విచారించి సదరు స్కూలుకు వెంటనే రికగ్నిషను యిప్పించి, మా పేట పేద విద్యార్థులకు ప్రాథమిక విద్యాభిక్ష పెట్టవలసినదిగా కోరుచున్నాను.

భవనంకోటి రెడ్డి

వామింట్టన్, మే 14

పాకిస్తాన్ ప్రభుత్వం రక్షణ పద్దు క్రింద పెద్ద పెద్ద మొత్తాలు వెచ్చించడంవల్ల ఆ దేశం అభివృద్ధికి తగినంత ధనం మిగలటం లేదని పాకిస్తాన్‌లో అమెరికా వ్యవహారాలను పరిశీలించే అధికారి శ్రీ జేమ్స్ వెల్లన్ అమెరికన్ కాంగ్రెస్‌లో ప్రకటించారు.

నల్లగొండ పట్టణానికి నీటి సరఫరా సౌకర్యం

15 లక్షల పథకానికి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం

నల్లగొండ, మే 15

నల్లగొండ పట్టణానికి నీటి సరఫరా సౌకర్యాలు కల్పించటానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 15 లక్షల పథకాన్ని ఒకదానిని ఆమోదించినది.

నల్లగొండ లోకల్ యింజనీర్ శ్రీ మోహన్‌రావు విలేఖరులతో ముచ్చటిస్తూ ఈ పథకం త్వరలోనే అమలు పరచబడుతుందని అన్నారు పట్టణానికి 6 మైళ్ళ దూరంలో ఉన్న శాసగల్ నదినుండి నీరు తీసుకోబడుతుందని, నదిలో నీళ్ళను రిజర్వు చేసి పంపుల ద్వారా పట్టణానికి సరఫరా చేయబడుతుందని అన్నారు

యితర పనులగురించి చెప్పుతూ లోకల్ ఇంజనీర్ 1958-59 స్థానికాభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించిన మొత్తములో వినియోగించబడినదని, ఈ సంవత్సరంలో 214 లక్షల కేటాయించబడినాయని ఈ మొత్తంలో కూడా మంచినీటి కాలువలు త్రవ్వడానికి వినియోగించబడగలదని అన్నారు.

ఇలాటి కాలువ త్రవ్వడానికే నల్లగొండజిల్లా బోర్డు మరో 3 లక్షలు మంజూరు చేసినదని, దశలవారీగా జిల్లాలోని అన్ని ప్రాంతాలలోను మంచినీటి కాలువలు త్రవ్వబడతాయని ఆయన అన్నారు.

నల్లగొండ పట్టణంలో రోడ్లపై టార్ వేయటానికి 35,000 రూపాయలు మంజూరుచేయబడినవి. సూర్యాపేట, భువనగిరి పట్టణాలలో కూడా రోడ్లపైటార్ వేయబడుతున్నది. నల్లగొండలో 42,000 రూపాయలతో ఒక టౌన్ హాల్ నిర్మించబడుతున్నది. దీనికి ముఖ్య మంత్రి శంఖుస్థాపన చేశారు.

40,000 వ్యయంతో నల్లగొండ కాటనగర్ రోడ్డుపైటార్ వేయటం జరుగుతున్నది,

నల్లగొండ, సూర్యాపేట, భువనగిరి పట్టణాలలో నిమ్నవర్గపరుతున్న స్వల్పాదాయ వర్గ వసతి గృహాల నిర్మాణం మరుకుగా సాగుతున్నది.

మాజీ బర్మా మంత్రి అరెస్టు

రంగూన్, మే 14

పూర్వం బ్రీయు ను మంత్రివర్గంలో సమాచార మంత్రిగా పనిచేసిన శ్రీ థాకిన్ పాన్ మ్యాంగ్ నేడు ఇక్కడ అరెస్టు చేయబడ్డారు.

అవినీతి నిరోధక చట్టాన్ని ఉల్లంఘించాడన్న నేరానికి ఆయన సోదరునిపై ఇప్పుడు విచారణ జరుగుతున్నది. ఈ సందర్భంలో శ్రీ మ్యాంగ్ అరెస్టు కూడా జరిగినది.

ఎఫ్ పి ఎఫ్ ఎల్. పార్టీ కార్యాలయంలో మరి ముగ్గురు మాజీమంత్రులు ఎదుటఆయనను పోలీసులు అరెస్టుచేశారు

ఆంధ్రనాటక కళా పరిషత్తు సర్వసభ్య సమావేశం

గుడివాడ, మే 18

ఆంధ్ర నాటక కళా పరిషత్తు సర్వసభ్య సమావేశము 12-5-59 తేదీ సాయంకాలము 4 గంటలకు నటశేఖర శ్రీ డి.వి సుబ్బారావుగారి అధ్యక్షతను గుడివాడ శరత్ టాకీసు హాలులో జరిగినది. పరిషత్తు స్థాయి సంఘమునకు మూడేండ్లకొకసారి జరుగవలసిన అధ్యక్షుని యెన్నిక ఈ సమావేశమున జరిగినది. అధ్యక్ష పదవికి, ప్రస్తుతము పరిషదధ్యక్షులుగానున్న శ్రీ రంగయ్యప్పారావుగారి పేరు ఒక్కటి మాత్రమే ప్రతిపాదింపబడినది. ఇతర ప్రతిపాదనలు లేనందున శ్రీ రంగయ్యప్పారావుగారు అధ్యక్షులుగా ఎన్నుకోబడినట్లు సమావేశాధ్యక్షుడు ప్రకటించిరి. ఉపాధ్యక్ష స్థానములు రెండింటికి, శ్రీ కాజ వెంకట్రామయ్య నటశేఖర్ శ్రీ డి.వి. సుబ్బారావుగార్ల పేర్లు రెండుమాత్రమే ప్రతిపాదింపబడుటచే వారువురూ ఉపాధ్యక్షులుగా ఎన్నుకోబడినట్లు ప్రకటింపబడినది. అధ్యక్షోపాధ్యక్షులుగా ఎన్నుకోబడిన పై ముగ్గురును సభ్యులు అభినందించుచు ఆంధ్ర నాటక రంగమునకు వారు చేయుచున్న సేవలను వర్ణించిరి. ఇటీవల ఢిల్లీలో జరిగిన భారతీయ భాషా నాటకోత్సవములలో ఉత్తమ నటుడుగా ఎన్నికయిన శ్రీ కె. పిట్టలేశ్వరరావుగారిని అభినందించుట తీర్మానింపబడినది. పరిషత్తు భవిష్యత్ కార్యక్రమమునుగూర్చి పలువురు సూచనలు గావించుచు ప్రసంగములు చేసిరి. పరిషత్తు మహాసభలు డిశంబరు అరవు వారములో తణుకు, తాడేపల్లిగూడెములలో అనేకచోట్ల జరుపుటకు అచటి కళాభిలాషులు సమావేశములో ఆహ్వానము నందించిరి. త్వరలో పేర్కొనబడు కార్యవర్గ మీ విషయమును నిర్ణయించవలసినదని అధ్యక్షులు ప్రకటించిరి.

రవీంద్రుని స్మారక చిహ్నాల స్థాపన

విరాళాలకోసం అగ్రనాయకుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 14

మహాకవి రవీంద్రనాథ్ టాగూర్ స్మారక చిహ్నాలను ప్రతిరాష్ట్రంలోనూ నెలకొల్పటానికి ఒక కేంద్ర నిధికి విరాళాలను ఇవ్వవలసినదిగా ప్రధాని శ్రీ నెహ్రూ, ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎస్. ఆర్. దాస్, మరి ఐదుగురు ప్రముఖులు నేడు సంయుక్త ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ప్రతి రాష్ట్రంలోనూ రవీంద్రుని స్మారక చిహ్నాలు ఏర్పాటుకు, ఈ నిధికే తన్, విశ్వభారతివంటి శాశ్వత సంస్థ ఏర్పాటుకుపై నిధిని వినియోగించవలసుంటుంది

రవీంద్రుని నూరవ జన్మదినోత్సవం త్వరలో జరుగనున్న సందర్భంగా వాయకులు పై విజ్ఞప్తి చేశారు. శ్రీ నెహ్రూ అధ్యక్షులుగా ఇందులోగాను ఒక కమిటీ ఏర్పాటయినది.

శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు సంఘానికి కోశాధికారిగాను శ్రీమతి ఇందిరాగాంధీ, శ్రీ హుమయూన్ కబీర్‌గార్లు సంయుక్త కార్యదర్శులుగాను నియమితులైనారు.

క్రమశిక్షణ చర్యల న్యాయస్థానం

హైదరాబాద్, మే 15

క్రమశిక్షణ చర్యల న్యాయస్థానం సభ్యుల సంఖ్యను రెండుకు పెంచిస్తూ, ఆంధ్రప్రదేశ్ అమ్మకం పన్ను అప్పిలేట్ ట్రిబ్యునల్, హైదరాబాదు అధ్యక్షులు శ్రీ ఆర్. కాళ్ళకూరావుని క్రమశిక్షణ చర్యల న్యాయస్థానం అధ్యక్షులుగా నియమిస్తూ 12-9-58 తేదీగల వుత్తర్వులు రద్దుచేయబడినవి. ఈ వుత్తర్వులు తక్షణం అమలులోనికి వస్తాయి.

ప్రస్తుతం సెలవులోనున్న క్రమశిక్షణ చర్యల ట్రిబ్యునల్ శ్రీ ఎం. రామమూర్తి తిరిగి పనిలో ప్రవేశించిన తేదీ నుండి యీ క్రమశిక్షణ చర్యల న్యాయస్థానంలో ఒకే ఒక సభ్యుడు వుండగలడు

మొదటి పంచవర్ష ప్రణాళికలో కేటాయించిన రు 87.50 లక్షల రూపాయలు 12,82,710 ఖర్చు అయింది. రాష్

వేలము ప్రకటన

1959-60 కలప కూపులు మునిగే-ప్రదేశం తహాలు-నాగార్జున సాగర్ రేంజి దేవరకొండ వ మిర్యాలగూడ, డివిజన్ నల్లగొండ.

ఇందు మూలముగా సమస్త జనులకు మరియు ముస్తాజర్లకు తెలియ పరచుట ఏమనగా కలపకూపులు మునిగే-ప్రదేశం తహాలు నాగార్జునసాగర్ రేంజి దేవరకొండ వ మిర్యాలగూడ పట్టిక ప్రకారము- 1959 మే 19వ తేదీ సోమవారము గం. 11 ఉదయం నాగార్జునసాగర్ విజయపురి (నార్తు) హిమెలాన్ రెస్టు హౌస్ నెం. 2లో వేలము వేయబడును.

* కాంట్రాక్టర్లు నిర్ణీత పై తేదీన, నిర్ణీత సమయమున విచ్చేసి వేలములో పాల్గొన గలరు.

ఇట్లు,
హుసైన్ బిన్ హుసిన్, డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్,
నల్లగొండ.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము
టెండర్ ప్రకటన

దిగువ పేర్కొన్న పనులకై పబ్లిక్ వర్క్సుశాఖ రిజిస్టర్డు కంట్రాక్టర్లు, ప్రసిద్ధమయిన ఫర్మ్సుల నుంచి సీలు చేసిన టెండర్లు ఆహ్వానింప బడుతున్నవి.

వ. సంఖ్య.	పని పేరు	దగ్గరగా కంట్రాక్టు సొమ్ము	కంట్రాక్టు స్వభావం	చలానా రూపంలో టెండరుతో పంపవలసిన బయానా— 2 1/2శాతం చొప్పున	పూర్తి చేయవలసిన కాలం
1	2	3	4	5	6
1.	ఇంజనీరింగు కళాశాలకు సమీపములో స్త్రీదీ ఫౌండ్రీ షాపుల నిర్మాణం	రూ. 1,12,747	కె 2 పీస్ వర్కు	రూ. 2,820	8 నెలలు
2.	ఇంజనీరింగు కళాశాల గనులత్రవ్వకం ఇంజనీరింగు పథకం నిమిత్తం శవనం నిర్మాణం	రూ. 1,49,020	,,	రూ. 3,700	9 నెలలు

టెండర్లు తీసుకొనుటకు ఆఖరి తేదీ సమయం	టెండర్లను విప్పే తేదీ సమయం	రేట్ల షెడ్యూలు, స్పెసిఫికేషన్లతో కూడిన టెండరు ఫారమ్ ధర చలానా రూపంలో మాత్రమే
7	8	9
1-6-59 మధ్యాహ్నం 3-30 గం.	1-6-59 సాయంకాలం 4 గం.	రూ. 10-00
2-6-59 మధ్యాహ్నం 3-30 గం.	2-6-59 సాయంకాలం 4 గం.	రూ. 11-00

1. పని అంతా ఒప్పందం బాండుపై సంతకం చేసిన తేదీనుంచి 6వ నెలలోపల చెప్పిన కాలంలో పూర్తి అవాలి. ఒప్పందం తేదీ "మార్కు పుట్" తేదీగా పరిగణించబడుతుంది.
2. కాంట్రాక్టు పత్రాలు చెల్లింపు సర్టిఫికెట్లను చూపిన కంట్రాక్టరులకే యీ పనికి టెండరు యివ్వ బడ్డాయి పుంటుంది.
3. పని ఎమ్. డి. ఎల్. ఎస్. ప్రకారం జరగాలి.
4. టెండరు ఫారాలు 22-5-59 నుంచి 30-5-59 వరకూ వ. వ. శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం, హెడ్ క్వార్టర్సు స్కూల్, రెడ్ హిల్సు, హైదరాబాదు-దక్కన్, అమ్మబడతాయి.
5. టెండర్లు కంట్రాక్టరులు లేక వారి ప్రతినిధుల సమక్షంలో విప్పబడతాయి.

కం. టి వీరాన్నాథ్‌రాయ్
వ. వ. శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్
హెడ్ క్వార్టర్సు స్కూల్, హైదరాబాదు-దక్కన్.

విజయవంతమైన 3 వ వారం!
వరలక్ష్మి ప్రొడక్షన్స్ వారి
వీర భాస్కరుడు
ఎస్. వరలక్ష్మి, రేలంగి, ఉదయకుమార్, కన్నాంబ, సూర్యకళ,
ప్యారడైజ్ (ఎయిర్‌కండిషన్డ్) రామా-వరంగల్
ఆటల సమయాలు: 2-30, 6-00, 9-30
(Trupix) —చక్రపాణి రిలీజ్—

9 వ దిగ్విజయ సంయుక్త వారం!


చిత్ర - సికింద్రాబాద్
ఆటల సమయాలు: 2-30, 6-00, 9-30
(Nima) — పూర్ణా రిలీజ్ —

ప్రధాని శ్రీ నెహ్రూ నేపాల్ పర్యటన
జూన్ 1 వ తేదీన ప్రారంభం

న్యూఢిల్లీ, మే 14

వచ్చే జూన్ నెల 11 వ తేదీన ప్రధాని శ్రీ నెహ్రూ విమానంలో ఇక్కడకు వస్తారు.

ఆయన నాలుగు రోజులపాటు నేపాల్‌లో పర్యటిస్తారు. ప్రధాని నెహ్రూ నేపాల్ రావటం ఇది రెండవసారి. ఆయన కార్యక్రమం వివరాలు ప్రకటించబడ లేదు. అయితే ఆయన రాజు మహేంద్రతో చర్చలు జరపగలరని భావించ బడుతున్నది.

నాగపూర్‌లో 415 మంది రిపబ్లికన్ పార్టీ కార్యకర్తల అరెస్టు

నాగపూర్, మే 13

జిల్లా మెజిస్ట్రేట్ జారీచేసిన 144వ సెక్షన్ ఉత్తర్వులను ఉల్లంఘించిన నేరానికి నేటిరాత్రి ఇక్కడ 415 మంది రిపబ్లికన్ పార్టీ కార్యకర్తలు అరెస్టయినారు.

అరెస్టయిన వారంతా మెజ్రామ్ గ్రూపుకు చెందినవారు పట్వర్ధన్ మైదానంలో బహిరంగసభ జరిగిన అనంతరం నిషేధాజ్ఞలను ఉల్లంఘించాలని వీరు నిశ్చయించారు. వీరు 16 జట్లుగా చీలి నిషేధాజ్ఞలను ఉల్లంఘించారు.

నగర మేయర్‌గా హరిజనుని ఎన్నుకోవాలట
శ్రీ కె. ఆర్. వీరాస్వామి విజ్ఞప్తి

హైదరాబాద్, మే 14

ఆంధ్ర ప్రదేశ్ రాజధాని అయిన హైదరాబాద్ నగర మేయర్‌గా ఒక హరిజనుని ఎన్నుకోవటం ఎంతైనా అవసరమని పెజెంట్స్ అండ్ వర్కర్స్ పార్టీ కార్యదర్శి శ్రీ కె. ఆర్. వీరాస్వామి నిన్న ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ హరిజనులు మేయర్లుగా ఎన్నుకోబడటానికి వీలైన పరిస్థితిని కల్పించటం లేదని ఆరోపించారు. హరిజన కార్పొరేటర్ల సంఖ్య తక్కువగా ఉన్నదని అనటానికి వీలులేదని ఆయన అన్నారు.

జంటనగరాల కార్పొరేషన్లు ఇంతవరకు ఒక్క హరిజనుడినైనా నిర్మించలేదని ఆయన విమర్శించారు. అనేక గృహ నిర్మాణ సహకార సంఘాలు ఏర్పడుతున్నప్పటికీ అందులో ఒక్కటి కూడా హరిజనులకు వసతి సౌకర్యాలు కల్పించే ప్రయత్నం చేయటం లేదనీ అందుచేతనే కనీసం ఇప్పుడైనా మునిసిపల్ యంత్రాంగం మేల్కొని హరిజనుల అవసరాలను తీర్చటానికి కృషి చేయటానికి పూనుకోవాలని ఆయన అన్నారు.

లోక్‌సభ స్పీకర్ చే జైజవాహర్ నగర్ కాలనీ సందర్శన

హైదరాబాద్, మే 14

లోకసభ స్పీకర్ శ్రీ ఎమ్. అనంతశయనం అయ్యంగార్ గత మంగళవారం నాడు జైజవాహర్ నగర్ కాలనీని సందర్శించారు. ఈ కాలనీ పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎమ్ ఆర్ కృష్ణ కృషితో నిర్మించబడింది.

కాలనీవద్ద శ్రీ అయ్యంగార్‌ను శ్రీ కృష్ణ ఆహ్వానించారు. ఈ కాలనీ నిర్మాణానికి శ్రీ అయ్యంగార్ చాలా ప్రోత్సాహ మిచ్చారని శ్రీ కృష్ణ అన్నారు. ఈ సందర్భంలో క్లుప్త ప్రసంగిస్తూ శ్రీ అయ్యంగార్ ఈ కాలనీ సాధించిన అభివృద్ధిని ప్రశంసించారు

కాలనీ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఇ. వి గోవిందన్ శ్రీ అయ్యంగార్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు

విద్యాశాఖ ఇనస్పెక్టర్ల మహా సభ

హైదరాబాద్, మే 14

రాష్ట్ర విద్యాశాఖ ఇనస్పెక్టింగ్ అధికారుల మహాసభ ఒకటి మే 18వ తేదీ నుంచి 3 రోజుల పాటు ఖైరతాబాద్‌లోని సెకండరీ గ్రేడ్ బేసిక్ ట్రైనింగ్ స్కూలులో జరుగుతుంది. ప్లానింగ్ శాఖ కార్యదర్శి శ్రీ సి. నరసింహం, విద్యాశాఖ కార్యదర్శి శ్రీ జి. సి. ఎల్. గ్విన్ మహాసభ మొదటి రోజున ప్రసంగిస్తారు. విద్యాశాఖ డైరెక్టర్ డాక్టర్ ఎస్. రాయలాల్ మహాసభకు అధ్యక్షత వహిస్తారు ఈ మహాసభ విద్యా శాఖకు సంబంధించిన సమస్యలను పరిశీలిస్తుంది.

బేసిక్ పద్ధతి ప్రకారం ప్రాథమిక విద్య పునర్వ్యవస్థీకరణ
జాతీయ చర్చాగోష్ఠిలో శ్రీ సయ్యద్ నూరుల్ హసన్ ప్రసంగం

(గత 13వ తేదీన డు అలహాబాద్‌లో జరిగిన జాతీయ చర్చాగోష్ఠిలో భారత ప్రభుత్వ విద్యాసలహాదారుడు శ్రీ కె. జి. సైయిదైన్ బేసిక్ విద్యపై ప్రాథమిక విద్య పునర్వ్యవస్థీకరణ అనే విషయంపై చేసిన ప్రసంగాన్ని ఈ దిగువ ప్రచురిస్తున్నాం. —సం.)

మన బాలబాలికలు పెరిగి పెద్దవారై సంఘానికి ఉపయోగకరంగాను, ఉల్లాసవంతంగాను సమన్వితమైన జీవితం గడపడానికి మన పాఠశాలలు దోహదం చేసేవిగా ఉండాలనీ, ఈ లక్ష్యానికి అనుగుణంగా పాఠశాలల పునర్వ్యవస్థీకరించడం అవసరమనీ మీరు అంగీకరిస్తారనుకుంటాను. ఏ పద్ధతి మరోవిధంగా చెప్పాలంటే పాఠశాలలను బేసిక్ పద్ధతి ప్రకారం పునర్వ్యవస్థీకరించాలన్న మాట. ఈ బేసిక్ విద్యను గురించి కొన్ని వాదోపవాదాలూ, అభిప్రాయ భేదాలూ ఉన్న మాట వాస్తవమే కాని అనేక ముఖ్యాంశాలలో బేసిక్ పాఠశాలలకూ, ఉత్తమమైన ఇతర రకాల పాఠశాలలకు, ఎక్కువ తేడా లేదు.

విద్యార్థులు తమ సాంఘిక వాతావరణాన్ని అవగాహన చేసుకొని గ్రామీణ జీవితం యొక్క సమస్యలను అర్థం చేసుకొనేటట్టు చేయాలి ఆరోగ్యం విషయమై శ్రద్ధ కల్పించాలి. మన సాంస్కృతిక వారసత్వం ఎటువంటిదో వారికి బోధించాలి. చదవడం, వ్రాయడం, గణితం నేర్పవలసి ఉంటుంది. సంఘంలో తాను భాగమని, దీని నిర్మాణాత్మక కార్యక్రమాలపాలలో తాను పాల్గొనే భావం రేకెత్తించాలి.

ప్రస్తుత పాఠశాలల స్వరూప స్వభావాలను పూర్తిగా మార్చివేస్తేనే గాని ఈ లక్ష్యాలను సాధించలేమనే వాదం కొంత వరకు సరైనదే మన ముందున్న సమస్యలను మరొక ఉమ్మడిగా పరిశీలిస్తే అని బ్రహ్మాండమైనవి, దుర్గమమైనవిగా గోచరించవచ్చును కాని ప్రతి పాఠశాలను విడిగా తీసుకొని అది సమాజంలో భాగమనే దృష్టితో పరిశీలించినట్లయితే, సమస్య తీవ్రత కొంత వరకు తగ్గుతుంది. స్కూలులో ఉన్న పిల్లవాడు ముగ్గురు ఉపాధ్యాయులు, తలిదండ్రుల యొక్క, పర్యవేక్షకాధికారుల యొక్క సహకారంతో పాఠశాల అభివృద్ధికి పట్టుదలతో కృషి చేస్తే ఏర్పడ్డ సమస్య అంటూ ఉండదు ఇంతవరకు ఈ దృష్టితో ఈ సమస్యను పరిష్కరించడానికి సరియైన ప్రయత్నం అంటూ జరగలేదు. పోతే లక్ష్యసిద్ధి అనవుగా పాఠశాలలను తీర్చి దిద్దుకోవడం విషయంలో కూడా మనం తగిన శ్రద్ధచూపడం లేదు పలాలా పలానా విషయాలలో నైపుణ్యం అలవర్చాలనీ, పలాన గుణాలను అలవర్చ జేయాలనే స్థూలంగా అనుకోవడమే తప్ప, అందుకు అనువైన సాధనాలను మనం వివరంగా రూపొందించుకోవడం లేదు. కొన్ని పాఠశాలలో ఉపాధ్యాయులకు ఇందుకు అనువైన శిక్షణ యివ్వడం లేదు. పాఠ్య ప్రణాళికను ఎలా అర్థం పూర్తి చేయాలనే తరగతి గదులలో జరుగుతున్న బోధనను పిల్లల వ్యక్తిత్వం ఏ విధంగా మారుతున్నదీ, ఈ మొదలైన విషయాలే వారికి పట్టడం లేదు. విద్యా బోధనకు సంబంధించిన సారస్యతాన్ని వారికి సమకూర్చి, పర్యవేక్షకాధికారులు వారికి తగిన మార్గం చూపించినట్లయితే పరిస్థితి కొంతవరకు బాగుపడుతుంది అంతేకాక ఇన్‌స్పెక్టర్లు కూడా పాఠశాలల దైనందినాభివృద్ధికి నిర్మాణాత్మకమైన సూచనలు చేయవలసి ఉంటుంది

బ్రహ్మాండమైన పథకాలువేసి వాటిని అమలు జరపకపోవడంకంటే ఇటువంటి చిన్నచిన్న సూచనలను ఆచరణలో పెట్టడంవల్ల ఎక్కువ ఉపయోగం ఉంటుంది.

ఇందుకో ఉదాహరణ చెబుతాను ఒక పాఠశాలలో ప్రతి పిల్లవాడి దస్తూరి బాగుపడేట్టు చేయడానికి ఉపాధ్యాయులు పూనుకున్నారు. దీని ఫలితంగా అబడి వాతావరణమే మారిపోయింది. విద్యార్థులలో క్రమశిక్షణ, బుద్ధి నైశిత్యం కూడా పెరిగాయి.

కాబట్టి పాఠశాలల పునర్వ్యవస్థీకరణ కార్యక్రమానికి అత్యధిక ప్రాముఖ్యం ఇవ్వవలసి ఉంటుందని నాఅభిప్రాయం.

మన విద్యా వ్యవస్థ అన్నింటాలా అలోగతిపాలై పోయిందనే తీవ్రవిమర్శలు వినిపిస్తోంది, ఇదే నిజమైతే మనం ఈ నాడు అమలు జరుపుతున్న సాంకేతికాభివృద్ధి ప్రాజెక్టులు సాధ్యమయ్యేవి కావు, కాని ఉపాధ్యాయుల అధీనంలోలేని కొన్ని పరిస్థితులవల్ల బోధనా ప్రమాణం క్రమశిక్షణ కొంతవరకు దెబ్బతిన్నాయన్న మాట వాస్తవమే. కాబట్టి ఈ లోపాన్ని మరం సరిదిద్దుకోవడానికి సర్వశక్తులా కృషి చేయవలసి ఉంది.

పోతే 6-11 వయస్సుగల బాల బాలికలందరికీ నిర్బంధంగా చదువు చెప్పడానికి మనం పూనుకున్నాం. ఇది చాలా బ్రహ్మాండమైన కార్యక్రమం సుమారు 2 కోట్ల మంది పిల్లలకు దీని ద్వారా చదువు చెప్పవలసి ఉంది. ఈ విద్యా విస్తరణ కృషిలో, పరిమాణం పేరుతో విద్యా ప్రమాణాలు తగ్గకుండా మనం చూసుకోవాలి ఎగువ దశలో ప్రజా స్వామ్యం సఫలం అవుతుందా? విఫలం అవుతుందా? అనేది చాలా వరకు మన పాఠశాలలలోను, కళాశాలల్లోను తర్ఫీదు అయే విద్యార్థుల మానసిక సాంఘిక చైతన్యంపై ఆధారపడి ఉంటుంది.

పై విధంగా పాఠశాలలను బేసిక్ పద్ధతి ప్రకారం పునర్వ్యవస్థీకరించడంలో లక్షలాది ఉపాధ్యాయులు, పర్యవేక్షకాధికారులు తోడ్పడవలసి ఉంటుంది అట్టి సహకారం లభించినప్పుడు మన జాతీయ విద్య సంతృప్తికరంగా అభివృద్ధి చెందగలదనడంలో సందేహం లేదు.

మీ కృషి జయప్రదం కావాలని ఆకాంక్షిస్తూ, కేంద్ర ప్రభుత్వమూ, విద్యా మంత్రిత్వ శాఖ మీతో సంపూర్ణంగా సహకరించగలవని వాగ్దానం ఇస్తున్నాను.

అటవీ ప్రాంతం విస్తరణకు కృషి
కేంద్ర మంత్రి ప్రకటన

పచ్‌మరి, మే 14

అటవీ ప్రాంతం అభివృద్ధికి, వంటచెరకు, పశుగ్రాసం నిల్వలను పెంచటానికీను సమాజాభివృద్ధి శాఖద్వారా ప్రజా సహకారం, సహాయాలతో దేశంలో ప్రతి ఏటా 40 లక్షల ఎకరాల మేర వంటచెరకు, మీదుల పెంపకం జరగగలదని కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ పంజాబ్‌రావు దేశ్‌ముఖ్ నేడిక్కడ ప్రకటించారు.

అటవీ వ్యవహారాల బోర్డు ఐదవ సమావేశంలో ప్రసంగించిన సందర్భంగా ఆయన పై విషయాన్ని ప్రకటించారు ప్రస్తుతం అటవీ ప్రాంతంగా ఉన్న భూమి వైశాల్యాన్ని మొత్తం భూమిలో మూడవ వంతుకు పెంచటానికి, ఫీడకలుగా వృథా అవుతున్న గేదె పేడను పొలాలలో ఉపయోగింపజేయటానికి కృషి జరగటం చాలా అవసరమని ఆయన వివరించారు. పొలాలు గేదె పేడను ఉపయోగించటం, వ్యవసాయ పరికరాలకు, కలపను, కర్రను ప్రత్యామ్నాయ లభ్యపరిచేయటం వల్ల అనేక ప్రయోజనాలు సిద్ధించగలవని ఆయన అన్నారు. గ్రామీణ ప్రజలకు ఉపాధ్యాయుల అవకాశాలను కల్పించటం వల్ల నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కూడా దోహదం చేకూర్చినట్టు అగలదని ఆయన అన్నారు.

ఆఫ్ఘనిస్తాన్‌లో రష్యా సైన్యాల ప్రవేశం వార్త
"టాస్" ఖండన

మాస్కో, మే 14

సోవియట్ సైన్యాలు ఆఫ్ఘనిస్తాన్‌లో ప్రవేశించినట్టు ఒక లండన్ పత్రిక ప్రచురించిన వార్తను సోవియట్ వార్తా సంస్థ నేడు అధికారికంగా ఖండించినది

ఇరాన్, పాకిస్తాన్ దేశాలలో సైనిక స్థావరాల ఏర్పాటు సమంజసమని ప్రజలలో అభిప్రాయం కలిగించే సంకల్పంతో ప్రకటించబడిన పై వార్త మొదటి నుంచి చివరి వరకు సృష్టించబడినదే తప్ప నిజంకాదని "టాస్" ప్రకటించినది

ధరవరలు

కొత్తూరు సీతయ్య గుప్త
ఉప్పూరు
ఉస్మానియా మార్కెట్, హైదరాబాద్
మే 15 నాటి ధరలు

ఎర్రజొన్నలు	71-0-0	72-0-0
,, పాత	78-0-0	82-0-0
దొడ్డు బియ్యం	56-0-0	57-0-0
బియ్యం అక్కుపట్లు	57-0-0	59-0-0
19 నెం. బియ్యం	58-0-0	59-0-0
గొట్టె బియ్యము	60-0-0	61-0-0
తెల్ల జొన్నలు	40-0-0	45-0-0
చప్పి ,,	82-0-0	88-0-0
పసుపు	80-0-0	87-0-0
కందులు	68-0-0	71-0-0
ఎర్రకందులు చిన్న	58-0-0	60-0-0
పెసలు	56-0-0	64-0-0
మినుములు	57-10-0	61-0-0
శనగలు	49-0-0	50-5-0
ఉలవలు	87-8-0	88-0-0
నెల్లము	68-8-0	70-0-0
మిర్చి-	215-0-0	240-0-0
చింతపండు	95-0-0	136-0-0
ఉల్లిగడ్డ	18-0-0	18-0-0
గోధుమలు	70-0-0	78-0-0
ఎర్రగోధుమలు	68-0-0	65-0-0
మక్క	78-0-0	—
కుసుమలు	55-0-0	60-0-0
నువ్వులు	85-0-0	104-0-0
ఇలాతివలుకు చిన్న	64-8-0	—
ఇలాతివలుకు పెద్ద	68-0-0	99-0-0
ఆముదాలు	71-0-0	73-12-0
పత్తిగింజలు	41-0-0	—
స్థూనె (సేరు28)	19-2-0	
కందిపప్పు పెద్ద	90-0-0	92-0-0
కందిపప్పు చిన్న	82-0-0	85-0-0
మినపపప్పు	74-0-0	76-0-0
పెసరపప్పు	80-0-0	90-0-0
శనగపప్పు	62-0-0	63-0-0
సిరిశనగపప్పు	78-0-0	—
లంకపప్పు	65-0-0	—
ధనియాలు	123-12-0	128-8-0

అంతరిక్షంలోకి మనిషిని పంపటానికి అయే ఖర్చు

వాషింగ్‌టన్, మే 13

అంతరిక్షంలోకి మనిషిని పంపటానికి అమెరికా ప్రభుత్వం 500,000,000 డాలర్లు ఖర్చు పెట్టవలసి ఉంటుంది.

—నాఫెన్

ప్రింటింగ్ మెషినరీ
అన్ని రకములైన ప్రింటింగ్ మెషినరీ రెడీ స్టాకు నుంచి సమంజసమైన రేట్లపై దొరుకును.
BANSI & Co.,
413, Kalbadevi Road.
Vasantwadi, Bombay-2.



SISTA'S-SG-82-TEL

—:మాన్యుఫాక్చరర్స్:—
అంబటి సుబ్బన్న అండ్ కో, సామర్లకోట
మా ఏజంట్లు అన్నితావులయందు గలరు
సికిందరాబాద్ డిపో: 8093, సుబ్రిక్ స్ట్రీట్ (పాత బోయిగూడ)
(Laxmi & Co)

18వ దిగ్విజయ వారం!


జమరుద్ మహల్-హైదరాబాద్
ఆటల సమయాలు: 3-00, 6-15, 9-30
(Trupix) — జగత్ పిక్చర్స్ రిలీజ్ —

నేడే చూడండి! నేడే చూడండి!!
సంగీతంలోను, కథావస్తువులోను ఇదివరకటి చిత్రాలు నెలకొల్పిన రికార్డులను అధిగమిస్తున్న మేటి చిత్రం— మీ కుటుంబంలోని ప్రతి వారు చూచి తీరాలి.

ప్రసాద్ ప్రొడక్షన్స్ వారి
భోలి బమాస్
నటీనటులు: నందా, బలరాజ్ సాహనీ, శ్యామా, ఘూమల్, రాధాకృష్ణ, రెహమాన్, శుభాఖోటె, మహమూద్
దర్శకత్వం: ప్రసాద్ సంగీతం: శంకర్, జైకిషన్
రాయల్ హైదరాబాద్
మినర్వా సికిందరాబాద్
ఆటల సమయాలు: 3-15, 6-15, 9-30
ఆటల సమయాలలో ఎడ్వాన్స్ బుకింగ్ గలదు. 6 వారాలుపాటు ప్రీ సేలు ఎతమాగం చెల్లేరవు 40 నయాపైసల ఖరీదుపై ఆకర్షణీయమైన క్యాలెండర్లు రెండు థియేటర్లవద్ద అమ్మబడుచున్నవి
(NIMA) — రాజు రిలీజ్ —

నేడే చూడండి! నేడే చూడండి!!
ఎక్కడ విన్నా, ఎవరినోట విన్నా ఈచిత్రం ప్రశంసలే వినవస్తున్నాయి. వినోదం కావాలనుకునే వారికి ఈచిత్రం వరప్రసాదం వంటిది

నిర్మాత: నందమూరి త్రివిక్రమరావు దర్శకత్వం: కామేశ్వరరావు, సంగీతం: టి. వి. రాజు
సాగర్ హైదరాబాద్
అలంకార్ సికిందరాబాద్
మార్కండేయ వరంగల్
(Trupix) 24వ తేదీ వరకు ప్రతిరోజు 3 ఆటలు: 2-00, 6-00, 9-30 — విజయరిలీజ్ —

కమతాలకు గరిష్ట పరిమితి

తెలంగాణా ప్రాంతంలో హెచ్చింపు చేయరాదని 9 మంది ఎం. పి. ల విజ్ఞప్తి

హైదరాబాద్, మే 14

ఆంధ్రప్రదేశ్ భూ కమతాల గరిష్ట పరిమితి బిల్లును సవరించటమో లేక అది తెలంగాణా ప్రాంతానికి వర్తించకుండా చేయటమో ఏదోఒకటి జరిగేటట్టు చేయాలని 9 మంది కాంగ్రెస్ ఎమ్. పి. లు కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధీకి సమర్పించిన ఒక మెమొరాండంలో కోరారు.

ఆ 9 మందిలో స్వామి రామానంద తీర్థ, మాజీ ఆర్థికమంత్రి శ్రీ వినాయక్ విద్యాలంకార్, మాజీ ఉపమంత్రులు శ్రీ పి. హన్మంతరావు, శ్రీమతి సంగం లక్ష్మీబాయి కూడా ఉన్నారు.

కొత్త బిల్లుప్రకారం యేటా 8600 రూపాయల ఆదాయం వచ్చే భూమి కాక 5400 రూపాయలు ఆదాయం తెచ్చే భూవసతిని గరిష్ట పరిమితిగా నిర్ణయించటం జరుగుతున్నది. కాని వరుసల మేరకు వదిలివేసే భూములను కూడా లెక్కలోకి తీసుకుంటే గరిష్ట పరిమితి 7200 రూపాయలకు పెరుగుతుందన్నమాట తెలంగాణాలో 8600 రూపాయల ఆదాయం తెచ్చే భూమిని గరిష్ట పరిమితిగా నిర్ణయించబడిన తర్వాత భూస్వామ్య సంబంధాలు మళ్ళీ ఒక స్థిరదశకు రావటానికి కొన్నేళ్ళు పట్టాయి. భూ సంస్కరణలు అమలు పరచటం జరిగినతర్వాత తెలంగాణాలో భూస్వామిత్వం గౌరవానికి చిహ్నమన్న అభిప్రాయం తొలగిపోయినదనీ అలాటప్పుడు ఈ కొత్త శాసనం వల్ల తెలంగాణాలో ఏ వర్గానికి కూడా నష్టం లాభం ఉందో లేదు భూస్వాములు కూడా లాభపడరు. రాష్ట్రమంతటికీ ఒకే శాసనమనే పేరుతో తెలంగాణాలో అసౌమయ పరిస్థితిని కల్పించటం మంచిదికాదు అని వారు అన్నారు.

పామర్రులో శ్రీ భమిడిపాటివారి జయంతి

పామర్రు, మే 11

శ్రీ భారతీ సమితి అధ్వర్యంలో ఇటీవల శ్రీ భమిడిపాటి రామేశ్వరరావు జన్మదినోత్సవం జరపబడింది. సభకు శ్రీ టి. వీరాంజనేయులు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు కోగంటి దుర్గా మల్లికార్జునరావు, భాగంటి శరభయ్యగారలు శ్రీ రామేశ్వరరావు సారస్వత సేవను కొనియాడారు.

సన్మానం

పామర్రు, మే 11

ఉద్యోగుల క్లబ్బులో మే 6వ తేదీన గౌరవనీయులును, ఉదార హృదయులును అగు శ్రీ వెంపటి లక్ష్మీనరసింహారావుకు లలితకళా సమితి వారు సన్మానం చేశారు.

సన్మాన సభకు శ్రీ తుర్లపాటి వెంకటావధాన్లు అధ్యక్షత వహించారు. సమితి కార్యదర్శి శ్రీ కోగంటి దుర్గా మల్లికార్జునరావు లలిత కళా సమితి తరపున సన్మాన పత్రాన్ని, ఖద్దరు శాలువను సమర్పించారు.

శ్రీయుతులు చావలి వెంకటేశ్వర్లు, తుర్లపాటి తిరుమలరావు, నిడుమోలు పూర్ణానందరావు, కె. నందీశ్వరరావు మిక్కిలినేని సుబ్బారావు ఆయన పరోపకార బుద్ధిని కొనియాడారు. శ్రీలక్ష్మీనరసింహారావు లలిత కళా సమితి వారికి కృతజ్ఞతను తెలియజేశారు. శ్రీకోగంటి దుర్గా మల్లికార్జునరావు వందన సమర్పణ చేశారు.

భారతదేశంలో జనాభా పెరుగుదల సమస్య

ప్రపంచ ఆరోగ్య సంస్థ సమావేశంలో మంత్రి శ్రీ కర్మార్కర్ వివరణ

జెనీవా, మే 14

భారతదేశంలో జనాభా పెరుగుదల తీవ్ర సమస్యగా పరిణమించినదనీ జనాభా పెరుగుదలను అరికట్టడానికి గాను తీవ్ర చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదనీ భారత ఆరోగ్య శాఖా మంత్రి శ్రీ డి.పి. కర్మార్కర్ నేడిక్కడ అన్నారు.

88 దేశాలు పాల్గొంటున్న ప్రపంచ ఆరోగ్య సమ్మేళనంలో ప్రసంగిస్తూ శ్రీ కర్మార్కర్ పైవిధంగా అన్నారు.

ప్రజారోగ్య పరిస్థితులు మెరుగు పడటంవల్ల మరణించే వారి సంఖ్య తక్కువైనదనీ, ఇందువల్ల కూడా జనాభా పెరుగుదల సమస్య తీవ్రమైనదనీ ఆయన అన్నారు.

భారతదేశంలో జనాభా పెరుగుదల సమస్యను అరికట్టడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ సహాయాన్ని కోరుతున్నామని కూడా ఆయన అన్నారు.

పంచాయతీ ఎన్నికలు

ఆలపాడు, మోటుమర్రి గ్రామాలలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం

ఖమ్మం, మే 15

ఆలపాడు గ్రామ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్‌కు మెజార్టీ సీట్లు లభించినవి. మొత్తం 6 సీట్లకు శ్రీ భాగం చిన రామయ్య, ఖాదర్ అలీ పోటీ లేకుండా ఎన్నికైనారు పోటీలో కమ్యూనిస్టు అభ్యర్థులను ముగ్గురిని ఓడించి, కాంగ్రెస్ అభ్యర్థులు ముగ్గురు శ్రీ భాగం పెదరామయ్య, భాగం శేషయ్య, వెంకయ్య (రిజర్వుడు) అత్యధిక మెజారిటీతో గెలుపొందారు. ఒక స్వతంత్ర అభ్యర్థి కూడా ఎన్నికైనారు. కమ్యూనిస్టులకు కేంద్రంగా భావించబడే ఆలపాడు గ్రామంలో వారు ఘోర పరాజయంపాలైనారు. మోటమర్రి గ్రామ పంచాయతీ ఎన్నికలలో శ్రీయుతులు మాదులు సోములు, సింగ్రా అక్కులు గెలుపొందారు. ఎన్నికలలో శ్రీ చిటుమోతు రాములు, దేవదానం శాళ్ళూరి వెంకయ్య, కనకయ్యగారలు గెలుపొందారు. ఈ పంచాయతీలో ఎన్నికైన వారందరూ కాంగ్రెస్ సభ్యులే. —మా.వి.

విశాఖ వార్తలు

విశాఖ పట్నం, మే 15

ఫ్రెండ్స్‌లీగ్ అధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీ జి. నరసింగరావు మెమోరియల్ గోల్డ్‌కప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌కు, ఇటీవల మునిసిపల్ స్టేడియంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కె. భీమశంకరం ప్రారంభోత్సవం చేశారు. కార్యదర్శి శ్రీ సి. శివరావు టోర్నమెంట్ వివరాలు తెలియజేశారు. అనేక పట్టణములు టీములు టోర్నమెంట్‌లో పాల్గొంటున్నవి.

స్థానిక పురమందిర సభ్యుల వార్షిక సమావేశం గత ఆదివారం శ్రీ వి. కె. గుప్త అధ్యక్షతన జరిగినది. 1959-60 సంవత్సర ఆదాయవ్యయ పట్టిక ఆమోదించబడింది. తదుపరి కార్యనిర్వాహక వర్గ సభ్యుల ఎన్నిక జరిగినది. అధ్యక్షులుగా శ్రీ తెన్నేటి విశ్వనాథం, ఉపాధ్యక్షులుగా శ్రీ వి. కె. గుప్త, కార్యదర్శిగా శ్రీ సి. సుందరరావు, సభ్యులుగా శ్రీయుతులు వి. వి. పానకాలరావు, వి. ఎం. గ్రాంట్, యన్. రంగారావు, ఆర్. వి. రమణ పాత్రుడు, జి బ్రహ్మజీ, పి. పార్థసారథి, యన్. నారాయణరావు, కె. వి. రామేశ్వరరావు ఎన్నుకోబడ్డారు.

విశాఖ జిల్లా జడ్జిగా శ్రీ యన్. ఓబులరెడ్డిగారు పదవీ స్వీకారం చేశారు. -మా.వి.

కొత్తగూడెంలో చౌక డిపోలు

త్వరలో నెలకొల్పాలని కార్మికుల అభ్యర్థన

కొత్తగూడెం, మే 14

పారిశ్రామిక కేంద్రమైన కొత్తగూడెంలో చవుక డిపోలను త్వరలో నెలకొల్పాలని నేడిక్కడ సమావేశమైన కాలరీ కార్మికుల సభ ఒక తీర్మానం ద్వారా ప్రభుత్వాన్ని అర్థించింది. రాష్ట్రంలోని పారిశ్రామిక ప్రాంతాలన్నింటిలోను చవుక డిపోలు తెరువబడతాయని ఇటీవల ముఖ్యమంత్రి చేసిన ప్రకటనకు కార్మిక సమావేశం తన హర్షాన్ని ప్రకటించింది.

కొత్తగూడెం గనులు ఒక దానిలో గని ఉద్యోగి ఒకరు కార్మికుల పట్ల మరుమగా ప్రవర్తించటం జరుగుతుందని, కాలరీ అధికారులు ఆ ఉద్యోగిపై తగు చర్య తీసుకోవాలని కూడా ఈ సమావేశం ఒక తీర్మానంలో పేర్కొన్నది.

Printed and Published by Srimati Sita Yudhvir at Vir Milap Press, Mukarramjahi Road Hyderabad, Editor: S Subrolia manidu

ఉస్మానియా ఎమ్.బి.బిఎస్., ఎం. డి., ఎం.ఎస్. పరీక్షా ఫలితాలు

1959 మార్చి నెలలో ఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్వహించిన ఎమ్ బి బి.ఎస్., డి.జి.ఓ., ఎమ్ డి., ఎమ్. ఎస్., పరీక్షల ఫలితాలు ఈ దిగువ ప్రచురింపబడినవి.

ఎం.బి.బి.ఎస్. ప్రథమ

ఈ దిగువ అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు:
3 4 5 6 8 9 11 13 15 17 18 20 21 22 24 25 27 28 29 31 33 34 35 36 (Distinction in Physiology), 37 38 39 40 44 45 46 47 48 49 50 51 52 54 55 56 57 58 59 60 61 62 63 64 65 66 67 68 69 71 72 73 74 75 76 77 81 85 96 103 105 106 107 108 109 10 (Distinction in Anatomy), 11 12 14 15 16 17 18 26 27 30 31 34 35 36 37 38 39 42 43 45 46 48 50 51 52 53 54 57 58 59 60 61 62 92 93 94 95 97 98 99 200 03 04

ఈ దిగువ అభ్యర్థులు పరీక్ష పూర్తి చేశారు.
86 87 88 89 90 92 93 120 21 22 69 71 72 74 75 82 84 85 86 205 06 09 11 12 14

ఈ దిగువ అభ్యర్థులు అనాటమీలో మాత్రం ఉత్తీర్ణులైనారు:
2 16 100 01 19 32 33 40 47 63 66 67 87 88 90 91 96 202

ఈ దిగువ అభ్యర్థులు ఫిజియాలజీలో మాత్రం ఉత్తీర్ణులైనారు:
12 14 23 30 32 41 42 53 82 95 97 98 102 28 56

ఎం.బి.బిఎస్. ద్వితీయ

ఈదిగువ అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు:
217 19 20 21 23 25 26 27 28 30 31 34 35 37 38 39 40 41 42 43 44 45 46 47 48 49 50 51 52 54 55 56 57 58 59 60 61 63 64 65 66 67 68 69 72 73 76 77 78 92 94 95 96 99 300 01 02 05 06 07 08 09 10 11 12 13 14 15

ఈ దిగువ అభ్యర్థులు పరీక్ష పూర్తి చేశారు:
281 82 83 84 85 86 87 88 89 90 318 19

ఈ దిగువ అభ్యర్థులు మెటీరియా మెడికా, ఫార్మకాలజీ, పాథాలజీ బాక్టీరియాలజీ, ఫోరెన్సిక్ మెడిసిన్‌లలో ఉత్తీర్ణులైనారు:
215 18 22 29 50 56 58 70 75 93

ఈ దిగువ అభ్యర్థులు పాథాలజీ, బాక్టీరియాలజీ, ఫోరెన్సిక్ మెడిసిన్ సోషియల్ మెడిసిన్, పబ్లిక్ హెల్త్‌లో మాత్రం ఉత్తీర్ణులైనారు:
233 62 98 304 16

ఎమ్.బి.బిఎస్. తృతీయ

(పాత సిలబస్)

821 & 822 నెంబర్లుకల అభ్యర్థులు పరీక్ష పూర్తిచేశారు.

820 నెంబరుకల అభ్యర్థి ఫోరెన్సిక్ మెడిసిన్‌లో మాత్రం ఉత్తీర్ణుడయ్యాడు

(కొత్త సిలబస్)

ఈ దిగువ అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు:
324 25 26 27 29 30 31 32 35 36 38 39 40 42 43 44 45 46 47 48 49 50 51 52 54 55 56 57 58 63 64 65 66 (Distinction in Midwifery) 67 68 69 70 71 72

ఈ దిగువ అభ్యర్థులు మెడిసిన్, మిడ్‌వైఫరీ ఆప్షల్ మాలజీలలో మాత్రం ఉత్తీర్ణులైనారు:
323 28 33

ఈ దిగువ అభ్యర్థులు మిడ్‌వైఫరీ సర్జరీ, ఆప్షనల్ జీలలో మాత్రం ఉత్తీర్ణులైనారు:
334 37 41 61 62

ఈ దిగువ అభ్యర్థులు మెడిసిన్, సర్జరీ ఆప్షనల్‌లలో మాత్రం ఉత్తీర్ణులైనారు:
353 360

359 నెంబరు అభ్యర్థి సర్జరీ, ఆప్షల్ మాలజీలలో మాత్రం ఉత్తీర్ణుడైనాడు

ఎమ్.బి.బి.ఎస్. ఫైనల్

(పాత సిలబస్)

ఈ దిగువ అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు:
374 77 78 89 83 85

ఈ దిగువ అభ్యర్థులు పరీక్ష పూర్తి చేశారు:
390 91 92 93 94 95 96 97 402

875 888 నెంబర్లుకల విద్యార్థులు మెడిసిన్, సర్జరీ ఆప్షల్ మాలజీలలో మాత్రమే ఉత్తీర్ణులైయ్యారు.

880 884 నెంబర్లుగల అభ్యర్థులు సర్జరీ మిడ్‌వైఫరీ ఆప్షల్ మాలజీలలో మాత్రం ఉత్తీర్ణులైనారు

887 నెంబర్ అభ్యర్థి మెడిసిన్ సర్జరీలలో మాత్రం ఉత్తీర్ణుడైనాడు.

401 నంబర్ అభ్యర్థి మెడిసిన్‌లో మాత్రం ఉత్తీర్ణుడైనాడు

881 889 899 నెంబర్లుగల అభ్యర్థులు ఆప్షల్ మాలజీలో మాత్రం ఉత్తీర్ణులైనారు

డి.జి.ఓ. పరీక్ష

ఈ దిగువ అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు:
1 2 4 5 6 8 9

ఎమ్. డి. (మెడిసిన్)

ఈ దిగువ అభ్యర్థులు థీసిస్‌లో మాత్రం ఉత్తీర్ణులైనారు:
1 2 3 4

ఎమ్ డి. (ఆబ్స్టెట్రిక్, గైనకాలజీ)

ఈ దిగువ అభ్యర్థులు డిస్సర్టేషన్‌లో మాత్రం ఉత్తీర్ణులైనారు:
8 9 11 12

ఎమ్ ఎస్. పరీక్ష

ఈ దిగువ అభ్యర్థులు డిస్సర్టేషన్‌లో మాత్రం ఉత్తీర్ణులైనారు:
1 2 3 4

ఘానా దొంగ అరెస్టు

[1వ పేజీ తరువాయి]

క్రీశం మద్రాసులో అతనికి నాట్యంలో బహుమతికూడా లభించిన దనికూడా తెలుస్తున్నది.

ప్రస్తుతం పట్టుబడిన సిద్దికీ ధనికుల కుటుంబంలో పుట్టాడని, ఊడపు గృహాలలో పెరిగాడని, చక్కగా అలంకరించుకుని, చక్కని పిల్లలకోసం ఎప్పటికప్పుడు వేటాడుతూ ఉంటాడని పోలీసులకు చేరిన వర్తమానంవల్ల తెలుస్తున్నది.

శ్రీ సిద్దికీ రాత్రులందు సైకిల్‌పైన ఏయిలుదేరి ఒకచుట్టు తిరిగి వస్తాడట. బర్మీయుమ్యంగా ఉన్నప్రదేశం, తాళం పెట్టిఉన్న ఇల్లు కనపడితే వాటి లోపలికి వడతాడట.

సుమారు1 సంవత్సరము నుంచి తాను 10ఇళ్లు దోచుకున్నట్టు శ్రీ సిద్దికీ పోలీసులకు తెలియపరిచాడు. అతని వద్ద దొరికిన సుమారు 2500 రూపాయల విలువగల దొంగ సొమ్ములు పోలీసులు స్వాధీనపరచుకున్నారు.

శ్రీ సిద్దికి దొంగలించిన ఆస్తిలో సైకిళ్లు, కుట్టు మిషన్‌లు, ఎలెక్ట్రిక్ స్టాప్‌లు, రేడియోలు మొదలైనవి ఎన్నో ఉన్నాయని తెలుస్తున్నది.

ఎటువంటి తాళాన్ని అయినా అతి తేలికగా పగుల కొట్టడంలో శ్రీ సిద్దికీ మొనగాడని, అది అతని అభిమాన విద్య అని తెలుస్తున్నది.

స్థానికపోలీస్ బ్రాంచి పోలీసులు శ్రీ హనుమంత నాయుడు అధ్వర్యాన ఇటీవల జరిపుతున్న "గాలింపు" మూలంగా శ్రీ సిద్దికికి సంబంధించిన సమాచారం లభించినట్టు తెలుస్తున్నది.

శ్రీ తిమ్మారెడ్డి సూచనలు

(1వ పేజీ తరువాయి)

భూమిని సాగుచేసే విషయంలో యథాస్థితికి ఆచరణయోగ్యమైనవి కాకపోవచ్చు. అందుకనే అధికారులకు, వ్యవసాయ దారులకు మధ్య సన్నిహిత సంబంధం ఉండాలని మనం కోరుతున్నాం

"రసాయనిక ఎరువుల ప్రయోజనాన్ని గురించి వ్యవసాయ దారులకు బోధించవలసిన అవసరం లేదు. వాటిని ఉపయోగించటం వల్ల కలిగే లాభాలు వారికి తెలియనివి కావు. కొరతపోతే వారికి కావలసిన ఎరువులను మంజూరు చేయలేకుండా ఉన్నాము. వీటిని విదేశాల నుంచి దిగుమతి చేసుకోవటం ఒక పెద్ద సమస్యగా ఉన్నది. ఆంధ్రప్రదేశ్‌లో ఒక ఫర్టిలైజర్ ఫ్యాక్టరీని నెలకొల్పాలని ముఖ్యమంత్రిగారు ప్రయత్నిస్తున్నారు."

అనంతరం శ్రీ తిమ్మారెడ్డి మాటాడుతూ వివిధ పంటలకు సంబంధించిన సమస్యలు, వాటి పరిష్కారాలు, వ్యవసాయ పరిశోధనలు, వ్యవసాయ విస్తరణ, పశుసంపద, పశువైద్యం, పశుగ్రాసం, పశుపోషణ, పాడి పరిశ్రమ, పశుసంతానోత్పత్తి, పశుపరిరక్షణ, పశుపరిశ్రమ, పశుపోషణ, పశుపరిశ్రమ, పశుపోషణ, పశుపరిశ్రమ, పశుపోష